


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 జనగామ

గురువారం 17, ఆగస్టు 2017

నిబంధన లేఔట్

జిల్లాలో యథేచ్ఛగా 'రియల్' దందా

- వ్యవసాయ భూముల్లో వెలుస్తున్న వెంచర్లు
- అక్రమ లేఔట్లతో ప్లాట్ల క్రయ,విక్రయాలు
- మునిసిపల్ ఖజానాకు గండి
- ప్రేక్షకపాత్ర పోషిస్తున్న అధికారులు

జిల్లా పరిధిలో 'రియల్' వ్యాపారులు నిబంధనలకు నీళ్లు వదిలి దందాకు దిగుతున్నారు. వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి, ఇష్టారాజ్యంగా వెంచర్లు ఏర్పాటు చేస్తూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారు.

ఈ విషయం గురించి తెలిసినా జనగామ మునిసిపల్ అధికారులకు చీమకుట్టినట్లయినా లేదు. అక్రమ లేఔట్లతో ప్లాట్లను ప్రజలకు అంటగడుతున్న వ్యాపారుల ఆగడాలకు ఇప్పటికైనా అడ్డుకట్ట వేయాల్సిన అవసరముంది. తద్వారా పురపాలక ఆదాయం పెరిగేందుకు మార్గం సుగమం అవుతుంది.

-జనగామ, ఆంధ్రజ్యోతి

సెంటర్ స్ప్రెడ్‌లో...



హైదరాబాద్-హన్మకొండ జాతీయ రహదారి పక్కన అనుమతులు లేని వెంచర్





జనగామ పట్టణ శివారులోని వడ్లకొండ బైపాస్ రోడ్డు పక్కన అనుమతులు లేకుండా ప్లాట్లు చేస్తున్న దృశ్యం

భవిష్యత్ కోసం

బాల్యంలో టీకా..

20

- ప్రాణాంతక వ్యాధులకు నుంచి రక్షణ
- ఒకే టీకాతో రెండు రోగాలకు చెక్
- నేటి నుంచి 31వ తేదీ వరకు వ్యాక్సినేషన్



రుబెల్లా టీకాలపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ తదితరులు

ఉమ్మడి జిల్లాల్లో గుడుంబా లేకుండా చేయాలి

- గంజాయి రవాణాను అరికట్టాలి
- బెల్ట్‌షాపులను నియంత్రించాలి
- ఇంజనీరింగ్ కళాశాలలపై ప్రత్యేక దృష్టి
- ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సభర్వాల్
- వరంగల్‌లో ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం



వివరాలు : 7లో..



రెవెన్యూ శాఖకు 'దీపం' బాధ్యతలు

- పకడ్బందీగా అమలుకు ఏర్పాట్లు
- జిల్లాకు 18,474 గ్యాస్ కనెక్షన్లు

వివరాలు : 2లో..

రెవెన్యూ శాఖకు ‘దీపం’ బాధ్యతలు

● పకడ్బందీగా అమలుకు ఏర్పాట్లు
● జిల్లాకు 18,474 గ్యాస్ కనెక్షన్లు



మండలాలవారీగా కేటాయించిన దీపం కనెక్షన్లు

మండలం	మంజూరైనవి	ఇచ్చినవి	ఇవ్వాల్సినవి
బచ్చన్నపేట	767	688	79
చిల్పూరు	900	834	66
దేవరుప్పుల	2270	1900	370
స్టేషన్‌ఘన్‌పూర్	2970	1217	1753
గుండాల	646	411	235
జనగామ	696	690	06
జనగామ అర్బన్	908	824	84
కొడకండ్ల	1505	1499	06
లింగాలఘణపురం	1421	1130	291
నర్మెట	325	321	04
పాలకుర్తి	3111	2350	761
రఘునాథపల్లి	1166	1156	10
తరిగొప్పుల	225	219	06
జఫర్‌గడ్	1564	1229	335
మొత్తం:	**18,474**	**14,468**	**4,006**

జనగామ, ఆంధ్రజ్యోతి: పేద కుటుంబాల వారు ఎదుర్కొంటున్న పొగ ఇబ్బందులను దూరం చేసేందుకు ప్రభుత్వం దీపం పథకం కింద సబ్సిడీపై వంట గ్యాస్ సిలిండర్లను అందజేస్తోంది. ఇప్పటి వరకు దశలవారీగా వాటిని లబ్ధిదారులకు అందించారు. గ్యాస్ సిలిండర్ కావాలనుకుంటే గ్రామీణులైతే ఎంపీడీవోలకు, పట్టణ ప్రాంత ప్రజలైతే మునిసిపల్ కమిషనర్లకు దరఖాస్తు చేసుకునేవారు. అయితే లబ్ధిదారుల ఎంపికలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతుండడంతో ప్రభుత్వం దీపం పథకం బాధ్యతలను తహసీల్దార్లకు అప్పగించింది. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి స్థాయిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. తహసీల్దార్ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లోని వీఆర్‌వోలు, వీఆర్ఏలు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

జిల్లాకు మొత్తం 18,474 సబ్సిడీ గ్యాస్ కనెక్షన్లు మంజురు చేశారు. వృద్ధులు, వితంతువులు, ఎస్సీఎస్టీ తదితరులకు ఈ పథకం కింద సిలిండర్లు అందజేయనున్నారు. ఆధార్‌కార్డు, తెల్లరేషన్ కార్డు దారులు ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోని వారిని ఎంపిక చేస్తారు. దరఖాస్తు ఫారాలను రేషన్ షాపులలో అందుబాటులో ఉంచారు. దరఖాస్తులను పూరించి తహసీల్దార్లకు అప్పగిస్తే పరిశీలన జరిపి అర్హులను గుర్తించి ఆన్‌లైన్ చేస్తారు. ఈ జాబితాను జిల్లా పౌరసరఫరాల శాఖ, కలెక్టర్ ఆధ్వర్యంలో పరిశీలించి లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్‌కనెక్షన్లు ఇస్తారు. ప్రభుత్వం రూ.1650 సబ్సిడీ ఇస్తుండగా లబ్ధిదారులు రూ.1200 చెల్లిస్తే గ్యాస్ సిలిండర్‌తో పాటు రెగ్యులేటర్, స్టౌను ఆయా ఏజెన్సీల ద్వారా లబ్ధిదారులకు అందజేస్తారు.

అర్హులకు కనెక్షన్లు ఇస్తున్నాం..



రుక్మిణీదేవి, డీఎస్‌వో

అర్హులను ఎంపిక చేసే బాధ్యతను పౌరసరఫరాల శాఖకు అప్పగించింది. ఈ మేరకు అర్హులైన వారిని గుర్తించి కనెక్షన్లు ఇస్తున్నాం. ఇప్పటివరకు మందికి 14,468 కనెక్షన్లు ఇచ్చాం. ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది.

‘పద్దెనిమిదేళ్లు నిండినవారు ఓటు నమోదు చేసుకోవాలి’

● ఇన్‌చార్జి ఆర్‌డీవో మాలతి

స్టేషన్‌ఘన్‌పూర్: పద్దెనిమిది సంవత్సరాలు నిండినవారు ఓటు నమోదు చేసుకోవాలని ఇన్‌చార్జి ఆర్‌డీవో మాలతి సూచించారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, నమిలిగొండ శివారులోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఓటరు నమోదు, ఓటు హక్కుపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు విలువ, దాని ప్రయోజనం, ఓటు ఎందుకు వేయాలి మొదలైన అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.సదానందం, ఎంఈవో లక్ష్మయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, హెచ్‌ఎం అరుణకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

19న జాతీయ అన్వేషిక ప్రయోగ నైపుణ్య పరీక్ష

● నేడే విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలి

జనగామ, ఆంధ్రజ్యోతి: జిల్లా కేంద్రంలోని ఏకశిల విద్యా కళాశాలలో ఈ నెల 19న జాతీయ అన్వేషిక ప్రయోగ నైపుణ్య పరీక్ష 2017 (నేషనల్ అన్వేషిక ఎక్స్‌పరిమెంటర్ స్కిల్ టెస్ట్) నిర్వహిస్తున్నట్లు అన్వేషిక సంస్థ కోఆర్డినేటర్ ఆర్.బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కస్తూర్బా, ఆదర్శ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులు ఏ మాధ్యమంలోనైనా పోటీలో పాల్గొనవచ్చునన్నారు. ప్రతీ తరగతి నుంచి ఒక్క విద్యార్థి మాత్రమే హాజరు కావాలన్నారు. పోటీలో పాల్గొనేవారు తమ పేరు, పాఠశాల పేరును ఈ నెల 17 సాయంత్రం ఐదు గంటలలోగా 9951253676 నెంబర్‌కు ఎస్‌ఎంఎస్ పంపించి రిజిస్టర్ చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.

‘గోదాంలలో ఇబ్బందులు తొలగించాలి’

జనగామ టౌన్: గోదాంలలో సిఎంఆర్(లేవీ బియ్యం) డంపింగ్ సందర్భంగా ఏర్పడే ఆటంకాలు తొలగించాలని జనగామ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు బుధవారం కమిషనర్, కలెక్టర్, జేసీలకు ఫిర్యాదు చేశారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో రైస్‌మిల్లర్స్ ప్రైవేటు గోదాం ఇన్వెస్టర్స్ సృష్టించే ఆటంకాలు, సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇబ్బందులు తొలగించి అధికారులు సహకరించాలని కోరారు.

చెరువుల్లోకి గోదావరి జలాలు

బచ్చన్నపేట: మండలంలోని చెరువులు, కుంటలు నింపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చేసిన కృషి ఫలిస్తోంది. బుధవారం కొడవటూరు శివారులో ఉన్న కర్నాలకుంట, గంగరబోయిన కుంటలు నిండి చింతల కుంటలకు నీళ్లు వెళ్తున్నాయి. దీంతో కొడవటూరు గ్రామ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కృషితో తమ చెరువులు, కుంటలను నింపుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు. లక్ష్మాపూర్ పాయింట్ నుంచి వస్తున్న ఈ నీటితో బసిరెడ్డిపల్లి, కట్కూరు, బచ్చన్నపేటలోని చెరువులు, కుంటలు నింపుకునే అవకాశం ఉందన్నారు.

ఆస్తులు కాపాడుకునేందుకే టీఆర్‌ఎస్‌లోకి ఎర్రబెల్లి

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి



హరిపిరాలలో జంగా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

తొర్రూరు : ఆస్తులను రక్షించుకోవడానికే ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు టీఆర్‌ఎస్‌లో చేరాడని డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు చెవిటి సుధాకర్ ఆధ్వర్యంలో జంగా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జంగా కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ టీడీపీలో గెలిచి రాజీనామా చేయకుండానే టీఆర్‌ఎస్‌లో చేరిన ఆయన కేవలం శంకుస్థాపన రాళ్లు వేస్తున్నారు తప్ప ఏ గ్రామంలో కూడా చెప్పుకోదగిన అభివృద్ధి చేయలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతోందని, కాంగ్రెస్ హయాంలోనే పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరిగిందని అన్నారు. గ్రామాల్లో, తండాల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాల పేరుతో కమీషన్లు దండుకుంటున్నారే తప్ప పనుల్లో ఏమాత్రం నాణ్యత లేదన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వానస్థితికి చేరుకోవడంతో గ్రామపంచాయతీ సమీపంలోని రోడ్డుపై వరి నాట్లు వేయడంతో పాటు నాగళ్లతో దున్ని నిరసన తెలిపారు. పార్టీలో చేరినవారిలో జాటోతు సురేష్, సురేందర్, రమేష్, ఎర్రబోయిన వెంకన్న, రామ్మూర్తి, లింగయ్య, జహంగీర్, కమల్, హన్మంతు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కె.నిరంజన్‌రెడ్డి, నాయకులు మోత్కూరి రవీంద్రచారి, తాళ్లపల్లి భిక్షం, గాండ్ల సంజీవ, తండా రవి, జాటోతు రవి, సోమరాజశేఖర్, గజానంద్, బొమ్మనబోయిన రామ్మూర్తి, మహేందర్, స్వామి, జలగం రామ్మూర్తి, అరుణ్‌కుమార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

‘మట్టి విగ్రహాలు ప్రతిష్ఠిద్దాం- పర్యావరణాన్ని రక్షిద్దాం’



మట్టి గణపతి విగ్రహాల తయారీ శిక్షణను ప్రారంభిస్తున్న డీఈవో

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: గ్రామ గ్రామాన ఈ సారి మట్టి గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు బాటలు వేయాలని డీఈవో ఎస్.యాదయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ ఎంఆర్‌సీలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మండలంలోని విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా డీఈవో మాట్లాడారు. పూర్వం గ్రామాల్లో మట్టి విగ్రహాలే ఏర్పాటు చేసుకునేవారని, క్రమంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలు వచ్చాయని, వాటిల్లో ఉండే రసాయనాలు చెరువులు, కుంటలు, కాలువల్లో కలుస్తున్నాయన్నారు. దీంతో భూగర్భ జలాల్లోకి, తాగే నీటిలోకి జిప్సమ్, సల్ఫర్, మెగ్రీషియం, కృత్రిమ రంగుల ద్వారా కాడ్మియం, సిలికాన్, పాదరసం, కర్బనం, సీసం, మాలిబ్డినం, ఆర్సినిక్ వంటి ప్రమాదకర రసాయనాలు చేరుతున్నాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమవుతుందన్నారు. మట్టి విగ్రహాలు పెట్టుకుంటే ఈ ప్రమాదం ఉండదన్నారు. ఈ సారి ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకుని కాలుష్యం పెరగకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎన్‌జీసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ విద్యాసాగర్, ఎంఈవో లక్ష్మయ్య, డీప్యూటీ ఈవో గౌసియా బేగం, డి.సత్యప్రకాష్, హెచ్‌ఎం అరుణకుమారి, ఎ.సతీష్ పాల్గొన్నారు. మండలంలోని ప్రతీ స్కూల్ నుంచి 10 మంది చొప్పున విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీపై శిక్షణ ఇచ్చారు. వీరంతా స్కూళ్లలో మిగతా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన ఎస్ఈ



స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పనులను పరిశీలిస్తున్న ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సత్యనారాయణ

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సత్యనారాయణ బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో పలు రోడ్ల పనులను పరిశీలించారు. పూర్తి కావస్తున్న ఆర్వోబీ పనులను, ఘన్‌పూర్ నుంచి పాలకుర్తి, జఫర్‌గడ్ వైపు నడుస్తున్న రోడ్ల పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ తహసిల్ ఆఫీస్ వద్ద నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ గాంధీ చౌరస్తా నుంచి ఆర్వోబీ వరకు చేపట్టబోతున్న రోడ్డు వెడల్పుపై బాధితులు ఎస్ఈ సత్యనారాయణకు మొర పెట్టుకున్నారు. రోడ్డు వెడల్పు 100 కాకుండా 60 అడుగులకే పరిమితం చేయాలని కోరారు. అంతకంటే ఎక్కువైతే అందరి ఇళ్లు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీనిపై ఎస్ఈ మాట్లాడుతూ రోడ్డు వెడల్పుపై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎవరికీ నష్టం జరగనీయమన్నారు. ఎస్ఈతో పాటు ఇంజనీరింగ్ అధికారులు నాగేందర్, నాగేశ్వర్‌రావు, కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్, నాయకులు కొలిపాక సతీష్, ఎమ్డీ ఖాజా, కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమశేఖర్, శ్రీనివాస్, గోలి శ్రీను, తెల్లాకుల రామకృష్ణ, ఎస్.ఆంజనేయులు, కె.సాంబయ్య పాల్గొన్నారు.

డబుల్ ఇళ్లకు ట్రబుల్


డబుల్‌బెడ్‌రూం ఇల్లు (మోడల్)

మొదటి విడతలో నాలుగు గ్రామాల ఎంపిక

ఇంకా ప్రారంభం కాని పనులు

దేవరుప్పుల: ఇళ్లులేని నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం 'డబుల్' పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా మండలంలో 18గ్రామ పంచాయతీలు ఉండగా పాలకుర్తి శాసనసభ్యుడు ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మొదటి విడతలో నాలుగు గ్రామాలను అధికారులు ఎంపిక చేశారు. 4గ్రామాలకు 127డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంకోసం ఒక్కోదానికి రూ. 5.50లక్షల చొప్పున రూ. 69,85000 ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయి. మండలకేంద్రమైన దేవరుప్పులకు 49, గొల్లపల్లికి 24, చిన్నమడూరుకు 34, ధరావత్‌తండకు 20డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించేందుకు కేటాయించారు. మంజూరైన ఇళ్లను నిర్మించేందుకు ఆయా గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను అధికారులు కసరత్తు చేశారు. దేవరుప్పులలోని విద్యుత్ సబ్‌స్టేషన్, జూనియర్ కళాశాల పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించేందుకు ఇటీవల ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. అయితే ఆ 'డబుల్' ఇళ్లకు 'ట్రబుల్' ఏర్పడింది. అక్కడి ప్రభుత్వస్థలం ఆక్రమణదారుల చేతిలో ఉండిపోయింది. కొందరికి గతంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. అట్టి స్థలానికి సంబంధించి రెవెన్యూ అధికారులు నిగ్గు తేల్చాల్సిఉంది. దాని వల్ల ఇంకా పనులు ప్రారంభం కాలేదు. వారం క్రితం కొంత స్థలంలో ఐబీ ఏఈ విద్యాసాగర్ మార్కింగ్ ఇచ్చారు. ఇంకా మంజూరైన మిగితా గ్రామాల్లో ఎలాంటి పురోగతి లేదు. ఇంకా 14గ్రామాలల్లో కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలు ఉన్నప్పటికీ నిధులు మంజూరు కాలేదు. కాగా, డబుల్ నిర్మాణాలకు అడ్డంకిగా ఉన్న సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుందోనని లబ్ధిదారులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి..

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు, గ్రామాల్లో సీసీరోడ్లు, అంతర్గత రోడ్ల మరమ్మతులు, ఇంటింటికీ తాగునీరు, మిషన్ కాకతీయ, వంటగదులు, కమ్యూనిటీహాల్స్ నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులను వేగవంతం చేసేలా పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇటీవల పాలకుర్తికి ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చినప్పుడు రూ. 100కోట్ల ప్యాకేజిని ప్రకటించిన విషయం విధితమే. అయితే అట్టి నిధులను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నారు. అయినా అనుకున్న స్థాయిలో పనులు ముందుకుసాగడంలేదు.

ఐకేపీ ఉద్యోగుల సమ్మె ప్రారంభం

ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం చెల్లించాలని డిమాండ్


జనగామ డీఆర్‌డీవో కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఐకేపీ ఉద్యోగులు

జనగామ, ఆంధ్రజ్యోతి : చాలీచాలని వేతనాలతో పన్నెండేళ్లుగా ఐకేపీ పరిధిలోనే మండల సమాఖ్యలో అకౌంటెంట్లు, ఆపరేటర్లు, అటెండర్లుగా పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం జనగామ డీఆర్‌డీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపీలో పనిచేస్తున్న తమకు గుర్తింపు లేకుండా పోయిందని, హెచ్‌ఆర్ పాలసీని వర్తింపజేయాలని, కనీస వేతనం నెలకు రూ.18,500 చెల్లించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు సెలవుతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, క్యాడర్‌ను ఫిక్స్‌చేసి జాబ్ చార్ట్ ద్వారా పని ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు.


రఘునాథపల్లిలో బోనాల జాతరకు తరలివస్తున్న మహిళలు

వైభవంగా బోనాల పండుగ

కదిలి వచ్చిన ఊరు ● మొక్కులు తీర్చుకున్న భక్తులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలో బుధవారం బోనాల పండుగను గ్రామస్థులు వైభవంగా జరుపుకున్నారు. గ్రామ దేవతలు తమ కుటుంబాలను చల్లాగా చూడాలని వేడుకుంటూ మహిళలు నూతన వస్త్రాలు ధరించి బోనాలను నెత్తిపై ఎత్తుకొని డప్పుచప్పుళ్ల...శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా తరలివచ్చారు. ఊరుఊరంతా భక్తి శ్రద్ధలతో కదిలివచ్చి నైవేద్యం సమర్పించి బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ సఫియాబేగం, ఈవోపీఆర్‌డీ గంగా భవాని ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఎస్సై పి.రంజిత్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.


బోనాలతో తరలివస్తున్న మహిళలు

వ్యక్తి అదృశ్యం


అదృశ్యమైన భిక్షపతి

పాలకుర్తి: మండలంలోని విస్నూరు గ్రామానికి చెందిన ఏలూరు భిక్షపతి (40) అదృశ్యమైనట్టు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 12న ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బుధవారం ఆయన కొడుకు సురేష్ తమకు ఫిర్యాదు చేశాడని తెలిపారు.

భూసేకరణకు సహకరించాలి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు

బచ్చన్నపేట: కాలువల కోసం చేపట్టిన భూసేకరణకు ప్రజలు సహకరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. శ్రీనివాసులు కోరారు. బుధవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో భూమి కోల్పోతున్న రైతులతో ఆయన మాట్లాడారు. కాలువల నిర్మాణాల కోసం గ్రామ పరిధిలో సుమారు 100 మంది రైతులకు సంబంధించి వంద ఎకరాల భూమి అవసరం ఉందని అన్నారు. జీవో 123 ప్రకారం గతంలో ఖుష్కి భూమి ఎకరాకు రూ. 3.55 లక్షలు, తరికి రూ.4.05 లక్షలు ఇచ్చామని, ప్రస్తుతం ఎకరాకు మరో రూ. 30 వేల చొప్పున అదనంగా కలిపి ఇస్తామని తెలిపారు. దీన్ని వ్యతిరేకించిన రైతులు మార్కెట్ రేట్ ప్రకారం ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ విషయమై కలెక్టర్, జేసీ రైతులతో నేరుగా మాట్లాడుతారని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తహసీల్దార్ విజయ భాస్కర్, వీఆర్‌వోలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో వివరాలు సేకరిస్తున్న డిప్యూటీ కలెక్టర్

సంక్షేమ, అభివృద్ధి పథకాలపై విద్యార్థులకు అవగాహన

చిలుపూర్: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. బుధవారం టీం లీడర్ గట్టగల్ల సంజీవ ఆధ్వర్యంలోని కళాకారుల బృందం పాఠశాలలో హెచ్ఎం రాంచంద్రారెడ్డి అధ్యక్షతన విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పాటలు, కళాప్రదర్శన ద్వారా రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, సోమన్న, కనకరాజు, చిరంజీవి, పన్నీరు కనకరాజు, గణేష్, అనపర్తి స్వప్నలతో పాటు ఉపాధ్యాయులు హిమాద్రి, సతీష్‌కుమార్, శైలజ, శ్రవణ్‌కుమార్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ..

అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి



బొంగు శ్రీశైలం, సర్పంచ్, అనంతారం

ప్ర: గ్రామాభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జ: ఆలేరు ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

ప్ర: గ్రామంలో ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు?

జ: గ్రామంలో రూ.60 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా. తాగునీటి సమస్య లేకుండా గ్రామపంచాయతీకి ట్రాన్స్‌ఫారంతో పాటు తాగునీటి కోసం రూ.7 లక్షల పైపులైన్ పనులు, రూ.25 లక్షల సీసీ రోడ్డు పనులు, రూ.3 లక్షలతో డ్రెయినేజీ నిర్మించాం. రూ.5 లక్షల యూత్ భవనం, రూ.13 లక్షలతో గ్రామపంచాయతీ నిర్మాణం, రూ.5లక్షలతో బీసీ కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

- గుండాల

తస్మాత్ జాగ్రత్త..!

● మండల కేంద్రంలో పందులు, దోమల స్వైర విహారం ● పొంచి ఉన్న వ్యాధులు ● భయాందోళనలో ప్రజలు



కాలనీలో నిలిచిన మురుగు నీటిలో తిరుగుతున్న పందులు



కాలనీలో పేరుకుపోయిన పారిశుధ్యం

రఘునాథపల్లి: కాలనీలో సైడు కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి పరిసరాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. కాలనీలలో ఉండే ఖాళీ స్థలాల్లో వర్షం నీరు నిలిచిపోవడంతో అంతా బురదమయమవుతుంది. మండలకేంద్రంలోని అంబేద్కర్‌భవనం ఎదుట వర్షం నీరునిలిచి కుంటను తలపిస్తుంది. మురుగునీటితో అంతర్గత రోడ్లు చిత్తడిగా మారాయి. దీంతో పందులు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇప్పుడు వ్యాధులు ప్రబలే సీజన్ కావడంతో ముందు జాగ్రత్త పడకపోతే జ్వరాలు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. మురుగునీరు నిల్వతో వస్తున్న దుర్వాసనను తట్టుకోలేక కాలనీ వాసులు ఇబ్బందిపడుతున్నారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు వచ్చే అవకాశం ఉండటంతో ప్రజలు తీవ్రభయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని మండలకేంద్రం ప్రజలు కోరుతున్నారు.

సిద్ధేశ్వరాలయంలో వరలక్ష్మి వ్రతాలు

బచ్చన్నపేట: ఈ నెల 18న శ్రావణ శుక్రవారాన్ని పురష్కరించుకుని ప్రముఖ శైవ క్షేత్రమైన కొడవటూరు సిద్ధేశ్వరాలయంలో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు పాలకమండలి చైర్మన్ బావండ్ల కృష్ణంరాజు, ఈవో రత్నాకర్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం ఆలయం వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ వరలక్ష్మీవ్రతాల్లో పాల్గొనే వారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో చల్లా రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంతరెడ్డి, మధు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

20న ఆటోయూనియన్ ఎన్నిక

రఘునాథపల్లి: మండల ఆటోయూనియన్ ఎన్నిక ఈ నెల 20న మండలకేంద్రంలోని ప్రభుత్వఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతుందని జనగామ జిల్లా ఆటోయూనియన్ అడ్‌హక్ కమిటీ కన్వీనర్ జేరిపోతుల కుమార్, కోకన్వీనర్ కర్రె రవి తెలిపారు. ఈ నెల 20న హైస్కూల్ ఆవరణలో ఉదయం 11 గంటలకు జరుగు యూనియన్ ఎన్నికలో మండల ఆటోయూనియన్ అధ్యక్ష, కార్యదర్శులను, కార్యవర్గసభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని, మండలంలోని ఆటోడ్రైవర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

నేటి నుంచి గ్రామసభలు

రఘునాథపల్లి: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2017-18 సంవత్సరానికి గాను రుణాల మంజూరు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వారిని ఎంపికచేయడానికి ఈ నెల 17 నుంచి 19 వరకు గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. 17న అశ్వారావుపల్లి, వెల్ది, ఖిలాషాపురం, మండెలగూడెం, మేకలగట్టు, గోవర్ధనగిరి, శ్రీమన్నారాయణపురం, కోడూరు, 18న జాఫర్‌గూడెం, కుర్చపల్లి, మంగలిబండతండా, రఘునాథపల్లి, ఫతేషాపురం, కోమల్ల, భాంజిపేట, గబ్బెట, నిడిగొండ, కంచనపల్లి, 19న ఎల్లారెడ్డిగూడెం, మాదారం, కన్నాయిపల్లి, ఇబ్రహింపురం, దాసన్నగూడెం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తుచేసుకున్న వారు గ్రామసభకు హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే 'ఎర్రబెల్లి' పరామర్శ

దేవరుప్పుల: మండలంలోని ధర్మగడ్డతండకు చెందిన భూక్యా రంగమ్మ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆమె కుటుంబసభ్యులను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే దయాకర్‌రావు పరామర్శించారు. ఈసందర్భంగా ఆర్థికసాయాన్ని అందించారు. మాధాపురం గ్రామానికి చెందిన బెదిగం ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బస్వమల్లేశం, భూక్యా జనార్దన్, మడికొండఎల్లయ్య తదితరులున్నారు.

నేటి నుంచి పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

చిలుపూర్: నేటినుంచి కృష్ణాజీగూడెంలో పోచమ్మ, ఎల్లమ్మదేవతా విగ్రహప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ ఎర్రబెల్లి చేరాలు, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల రాజయ్య తెలిపారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రూ. 10 లక్షలతో గ్రామస్థుల సహకారంతో నిర్మించిన దేవాలయాల్లో పోచమ్మ, ఎల్లమ్మ విగ్రహాలకు దీపారాధనతో కార్యక్రమం ప్రారంభిస్తామని, అనంతరం దేవతావిగ్రహాలకు జలాధివాసం, అభిషేకం తదితర ప్రత్యేకపూజలు నిర్వహించి ఐదురోజులపాటు ప్రతిష్ఠిత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మారపాక ఇస్సాక్, దయాకర్, పుట్ట కిరణ్‌రెడ్డి, వడ్లకొండ యాదగిరి, సాంబరాజు, బీఎం రాజు, సాదం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

బచ్చన్నపేట: జిల్లాఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు పొందిన బచ్చన్నపేట తహసీల్దార్ విజయభాస్కర్‌ను రెవెన్యూ అధికారులు, సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి సివిల్‌సప్లయ్ డీటీ బాశెట్టి హరిప్రసాద్ హాజరై సన్మానించారు. జిల్లాలోనే బచ్చన్నపేట రెవెన్యూవ్యవస్థకు మంచిపేరు తీసుకురావటానికి తహసీల్దార్ చేసిన కృషి మరువలేనిదని వక్తలు అన్నారు. కార్యక్రమంలో డీటీ సునీత, ఆర్ఐ షాకీర్, వీఆర్వోల సంఘం మండలాధ్యక్షుడు యాదగిరి, నాగార్జున, అంజనేయులు, రాజేశ్, శ్రీకాంత్, సత్యనారాయణ తదితరులున్నారు.

ఘన్‌పూర్ సర్పంచ్ ప్రతాప్‌కు సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్టేషన్ ఘన్‌పూర్ సర్పంచ్ ఇల్లందులప్రతాప్ ఉత్తమ సర్పంచ్‌గా అవార్డుఅందుకోవడంతో బుధవారం పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. సీడ్‌బాల్స్ తయారీలో ఘన్‌పూర్ ప్రథమస్థానం దక్కించుకున్న సందర్భంగా సర్పంచ్ ఈఅవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఈవోబాబురావు, ఎంపీటీసీ దయాకర్, ఉపసర్పంచ్ అనిత, మల్లయ్య, ఎల్లయ్య, శ్రీను, వెంకటయ్య, జేకబ్, ఎమ్డీ ఖాజా, కృష్ణారెడ్డి, బాబు, సాంబయ్య, సోమశేఖర్, శీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న వ్యాపారులు

'టీకాలు ఇప్పించేందుకు లయన్స్ క్లబ్ కృషి'

బచ్చన్నపేట: ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధులను నిలువరించటానికి వేసే టీకాలకు లయన్స్ క్లబ్ తరపున సహాకారాలు అందిస్తామని క్లబ్ మండల అధ్యక్షుడు ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. 9 మాసాల నుంచి 15 సంవత్సరాల వరకు వయస్సు కలిగిన వారందరికీ టీకాలు ఇప్పించేందుకు అవసరమైన ప్రచారం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం జిల్లాఉత్తమ సర్పంచ్‌లుగా ఎన్నికైన క్లబ్ సభ్యులు గంగం సతీష్‌రెడ్డి, బేదాటి సిద్దులును సన్మానించారు. కార్యక్రమంలో మండలకార్యదర్శి రాజేశ్వర్, ఇర్రి రమణారెడ్డి, ఎన్.బాలకిషన్‌గౌడ్, టి.మల్లేశం, మధన్, బి.మల్లయ్య, బి.చంద్రారెడ్డి, మేకల రంగారెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'డీఎస్ఈ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలి'

నర్మెట: ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న హైదరాబాద్‌లోని డీఎస్ఈ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టినట్లు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాగ కైలాసం తెలిపారు. బుధవారం మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో డీఎస్ఈ కార్యాలయ ముట్టడి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నియామకం అయిన క్యాడర్లోనే ఉంటున్నారన్నారు. జీవో నెం 342కు విరుద్ధంగా వచ్చిన మెమో 26559 వెంటనే రద్దు చేయలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమస్యల పరిష్కారం చేపట్టిన డీఎస్ఈ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బానోతు హరిలాల్, బానోతు రవీందర్, కొలనుపాక లక్ష్మినర్సయ్య, యాదగిరి, గుడ్ల కిష్టయ్య, మంజుల, స్వప్న పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

గిరక తాటి మొక్కల పంపిణీ

దేవరుప్పుల: మండలకేంద్రంలో గురువారం కొడకండ్ల మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ దయాకర్ గిరికె తాటి మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా గీతకార్మికులకు 130మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బబ్బూరి యాదగిరి, గౌడ సంఘం నాయకులు కారుపోతుల భిక్షపతి, చిలుపురం సోమయ్య, తీగల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



దేవరుప్పులలో గిరక తాటి మొక్కలను పంపిణీ చేస్తున్న కొడకండ్ల మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ దయాకర్

హిందీపై పట్టు సాధించాలి: సీఐ

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: త్రిభాషా సూత్రంప్రకారం విద్యార్థులు తెలుగు,ఇంగ్లీష్‌తో పాటు హిందీభాషపై పట్టుసాధించి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కృషిచేయాలని సీఐ రావుల నరేందర్ పిలుపునిచ్చారు. స్టేషన్ ఘన్‌పూర్‌లోని కృష్ణవేణి హైస్కూల్‌కు చెందిన రాష్ట్ర భాషలో 19 మంది, మధ్యమలో తొమ్మిది మంది, ప్రాథమికలో 10 మంది, పరిచయ్‌లో 29 మంది విద్యార్థులు దక్షిణభారత హిందీప్రచారసభ హైదరాబాద్ వారు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులు కాగా బుధవారం వారికి సర్టిఫికెట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా సీఐ ముఖ్యాతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. సమావేశంలో స్కూల్‌డైరెక్టర్ నాగేంద్రకుమార్, ప్రిన్సిపాల్ జి.కుమారస్వామి తదితరులున్నారు.

ఇంటర్వ్యూ..

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నాం



డాక్టర్ పి.కరుణాకర్‌రాజు- మండల వైద్యాధికారి, లింగాలఘణపురం

ప్ర: మండలంలో సీజనల్ వ్యాధుల ప్రభావం ఎలా ఉంది?

జ: మండలవ్యాప్తంగా సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కడా లేదు. అలాంటి జబ్బులు రాకుండా ముందుజాగ్రత్తగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం.

ప్ర: రూబెల్లా, మీజిల్స్ టీకాలు ఎప్పటి నుంచి వేస్తారు?

జ: రూబెల్లా మీజిల్ టీకాలను ఈనెల 17 నుంచి వేసేందుకు అన్నిరకాల ఏర్పాట్లను పూర్తిచేశాం. ఇందుకు సిబ్బందికి కూడా శిక్షణ ఇచ్చాం.

ప్ర: అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయా?

జ: మండల ప్రాథమికఆరోగ్యకేంద్రంలో కుక్క, తేలు, పాముకాటుతో పాటుగా అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయి.

- లింగాల ఘణపురం

జ్వరాలతో అల్లాడుతున్న జనం

● వైద్యశిబిరం కొనసాగించాలంటున్న తానేధార్‌పల్లి దళిత కాలనీ వాసులు ● రక్షిత మంచి నీరందించాలని డిమాండ్



దళితవాడలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు (ఫైల్)



గేట్‌వాల్వ్ సరిచేస్తున్న జీపీ కార్మికుడు



జ్వరంతో బాధపడుతున్న యువతి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తానేధార్‌పల్లి దళితకాలనీ వాసులకు వైరల్‌ఫీవర్స్ నుంచి విముక్తి కలిగించేందుకు వైద్యశిబిరాన్ని మళ్లీ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. గ్రామ దళితకాలనీ ప్రజలు నెల పదిరోజులుగా వైరల్ ఫీవర్స్, కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. ఈ విషయంపై మీడియాలో పలు కథనాలు ప్రచురించడంతో పలువురు రాజకీయ నాయకులు గ్రామాన్ని సందర్శించి వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఒకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు వందమందికి పైగా పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. మిగిలిన వారిని మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి రావాలని చెప్పి శిబిరాన్ని ఎత్తేశారు. కానీ జ్వరాలు మాత్రం తగ్గలేదు. దీంతో కాలనీవాసులు వ్యాధులు అదుపులోకి వచ్చే వరకు కాలనీలో వైద్యశిబిరం కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ అధికారుల సందర్శన

గ్రామంలో నీటికలుషితం వల్ల జ్వరాలు వస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుతో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రజిత, వర్క్ ఇన్‌స్పెక్టర్ లింగమూర్తి కాలనీని సందర్శించి గేటువాళ్లమరమ్మతు, పైపులైన్ లీకేజీలను సరిచేయించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి రెండుమూడు రోజులుగా గ్రామాన్ని సందర్శిస్తూ శానిటేషన్ పనులను పర్యవేక్షిస్తున్నారు. వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేశారు. కాలనీకి రక్షిత మంచినీరు అందించాలని, జ్వరాలు తగ్గుముఖం పట్టే వరకు క్యాంపు కొనసాగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

క్యాంపు కొనసాగించాలి : గుండె రంజిత్‌కుమార్

నెలరోజుల నుంచి వస్తున్న జ్వరాలు ఒక్కరోజుతో పోతయా? రెండుమూడు గంటలు పరీక్షలు చేసి మందులిచ్చి క్యాంపు ఎత్తేశారు. మా కాలనీలో జరాలు తగ్గేవరకు క్యాంపు ఉంచాలి, డాక్టర్లు రోజూ వచ్చిపోవాలి. జ్వరాలు తగ్గక అనేక అవస్థలు పడుతున్నాం.

స్వచ్ఛమైన నీరు అందించాలి : గుండె ప్రేమలత

పైపులు లీకై, గేటువాళ్ల దగ్గర నీళ్లు లీకై నల్లాలకు చెరువులో నీళ్లు, మురికి నీళ్లు వచ్చి జరాలొస్తున్నాయి. మంచినీళ్లు తాగాలని డాక్టర్లు చెపుతున్నారు కానీ మంచినీళ్లు లేవాయె. ఊళ్లో ఉన్న ప్లాంటు బాగుచేసి మాకు మంచినీళ్లు అందియ్యాలె.

సూరారం పాఠశాలకు ఫ్యాన్ల వితరణ

జఫర్‌గడ్: మండలంలోని సూరారం ప్రాథమికోన్నత పాఠశాలకు వైస్ ఎంపీపీ కాసర్ల ఏలియా బుధవారం రెండు సీలింగ్ ఫ్యాన్లను అందించారు. ఈ సందర్భంగా ఏలియా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లాపై వ్యాసరచన పోటీలు



కేజీబీవీ విద్యార్థులకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న అధికారులు

లింగాలఘణపురం: చిన్నారులల్లో సంభవించే ప్రమాదకర వ్యాధుల్లో మీజిల్స్, రూబెల్లా వైరస్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎమ్మార్‌పై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ కరుణాకర్‌రాజు నేతృత్వంలో మండలంలోని చీటూరు, లింగాలఘణపురం జడ్పీ హైస్కూల్, మోడల్‌స్కూల్, కస్తూర్భాగాంధీ విద్యాలయం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణాకర్‌రాజు మాట్లాడుతూ మీజిల్స్ రూబెల్లా టీకాను 9నెలల వయసు చిన్నారుల నుంచి 15 ఏళ్ల వయసుగల విద్యార్థుల దాకా వేయించుకోవాలన్నారు. పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రారెడ్డి హెచ్‌ఎం ఏకనాథం, శంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పుష్పకుమారి, స్పెషలాఫీసర్ అన్నపూర్ణ, హెల్త్‌సూపర్‌వైజర్ తుకారాం, హెల్త్‌అసిస్టెంట్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులపై సమీక్ష

కొడకండ్ల: మండలంలో ఈజీఎస్‌ఫండ్స్‌తో జరుగుతున్న పనులపై ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఏపీవో నరిగెకుమారస్వామి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు, డంపింగ్ యార్డులు, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మిస్తున్న వంటగదులు, తదితర నిర్మాణాల పరిస్థితిపై, మండలంలో హరితహారం గురించి సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమీక్షలో ఏపీఎం రమణాచారి, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ప్రింటర్లు అందజేత

జఫర్‌గడ్: మండలంలోని తిమ్మంపేట ఉన్నతపాఠశాల, తీగారం ప్రాథమికోన్నత పాఠశాలలకు తిమ్మంపేట వాస్తవ్యుడు చాడ ప్రవీణ్‌రెడ్డి రూ. 40 వేల విలువ చేసే జిరాక్స్ మిషన్లు, ప్రింటర్లను అందించారు. ఈ సందర్భంగా తీగారం హెచ్‌ఎం శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రవీణ్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోలన్నారు. కార్యక్రమంలో నిఖిల్‌రెడ్డి, నరేందర్, మహేందర్, సతీష్ తదితరులున్నారు.

ప్రోత్సాహక బహుమతి అందజేత

జఫర్‌గడ్: మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2016-17 విద్యా సంవత్సరంలో 9.5 గ్రేడ్ మార్కులు సాధించిన ఎం.ప్రశాంత్‌కు అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు చాడ గణేష్‌రెడ్డి రూ. 5000లను అందించారు. గణేష్‌రెడ్డి తల్లిదండ్రులు లక్ష్మి, ఇంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఈ బహుమతి అందించినట్లు తెలిపారు.

'బాల వికాస సేవలు వినియోగించుకోవాలి'

జఫర్‌గడ్: బాలవికాస సేవలను వినియోగించుకోవాలని రఘునాథపల్లి సర్పంచ్ బి.సుకోధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రఘునాథపల్లిలో బాలవికాస ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత ఆరోగ్య, వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజారోగ్యం కోసం బాలవికాస వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డా.రమేష్, బాలవికాస ప్రతినిధులు షంసోద్దీన్ తదితరులున్నారు.

'విద్యార్థులు కష్టపడి చదవాలి'



విద్యార్థినికి నగదు పురస్కారం అందిస్తున్న నెల్లుట్ల రాజశ్రీ

లింగాలఘణపురం: విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమఫలితాలు సాధించాలని తద్వారా తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తేవాలని నెల్లుట్ల విజయలక్ష్మీ స్మారక ట్రస్ట్ చైర్మన్ నెల్లుట్ల రాజశ్రీ అన్నారు. మండలంలోని నెల్లుట్ల జడ్పీ బాలికల పాఠశాలలో బుధవారం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. కెనడాలో ఇంజనీర్‌గా పనిచేస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థి నెల్లుట్ల తిరుమల్‌రావు పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గత 6 సంవత్సరాలుగా స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నారు. ఈ మేరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.20 వేల నగదు పురస్కారాన్ని అందించారు. కార్యక్రమానికి హెచ్‌ఎం ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు అలియా, సర్వర్, సుచరిత, ప్రేమలత, మజ్తహిదుద్దీన్, సుకన్య, గులాం సంధాని తదితరులు పాల్గొన్నారు.

'నేటినుంచి మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ పంపిణీ'

చిలుపూర్: నేటినుంచి మండలంలోని అన్నిగ్రామాల్లో మీజిల్స్, రూబెల్లా టీకాలు పంపిణీ చేయనున్నట్లు మల్కాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చందు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమానికి 9నెలలు నిండిన పిల్లలతో మొదలు 15 సంవత్సరాలలోపు వారు అర్హులన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.

'సర్వాయి పాపన్న జయంతిని జయప్రదం చేయాలి'

కొడకండ్ల: సర్దార్ సర్వాయిపాపన్న 367వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా జైగౌడ అధ్యక్షుడు బొమ్మగాని విక్రంగౌడ్ కోరారు. మండలకేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసి గౌడకులస్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 18న కొడకండ్లలోని శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయంఆవరణలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో గౌడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పి.వెంకన్న, బీసీ సంక్షేమ జిల్లా కార్యదర్శి పూజారి యాకేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓబుల్‌కేశ్వాపూర్‌కు రానున్న
డిప్యూటీ సీఎం కడియం, విప్ వెంకటేశ్వర్లు

జనగామ, ఆంధ్రజ్యోతి: జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమానికి గురువారం డిప్యూటీసీఎం కడియంశ్రీహరి, ప్రభుత్వ విప్ బోడ కుంటి వెంకటేశ్వర్లు హాజరుకానున్నారు. కార్యక్రమంలో ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, కలెక్టర్ శ్రీదేవసేన పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

ఆటో చోరీ
పార్కింగ్ స్థలం నుంచి అపహరించిన దొంగలు

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలోని సత్రం ఏరియాలో పార్క్ చేసి ఉంచిన ఆటోను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. ఈ సంఘటన బుధవారం రాత్రి జరిగింది. లింగాలఘణపురం మండలం కుందారం గ్రామానికి చెందిన పాశం సందీప్ ఏపీ 36 వై 1486 సత్రం ఏరియాలోని ఇన్నారెడ్డి హాస్పిటల్ సమీపంలో పార్క్ చేసి టీ తాగేందుకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

'జంగా' సుడిగాలి పర్యటన


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న జంగా

దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రెడ్డిరాజుల కొండమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో డీసీసీప్రధాన కార్యదర్శి గండిపెల్లి యాకయ్య, ఓడపెల్లి రవీందర్, రసూల్, జాకీర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతనజంటను ఆశీర్వదించిన జంగా

కడవెండి గ్రామానికి చెందిన నల్ల యాదగిరి కూతురు వివాహానికి జంగా రాఘవ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు పంతం అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

తాటికొండలో పోచమ్మ బోనాలు


బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో గౌడసంఘం ఆధ్వర్యంలో బుధవారం పోషమ్మబోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. డప్పుచప్పులు, శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలను ఘనంగా పోచమ్మ గుడికి తీసుకెళ్లారు.

108 సిబ్బందికి 'ఉత్తమ' అవార్డులు

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో సేవలు అందించే 108 అంబులెన్స్ సిబ్బంది జిల్లాస్థాయి ఉత్తమ సేవల అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. పైలెట్ రవికుమార్, ఈఎంటీ భాస్కర్‌లు ఉత్తమ అవార్డులు ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. అవార్డులు అందుకున్న 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

ప్రాణహిత నదిలో ఇద్దరు బాలికల గల్లంతు

మహదేవపూర్: తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ప్రాణహిత నదిలో ఇద్దరు బాలికలు బుధవారం సాయంత్రం గల్లంతైనట్లు మహారాష్ట్ర పోలీసులు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లికి చెందిన స్వప్న(15), మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన వెంకటమ్మ(14) అలియాస్ తిరుపతమ్మతోపాటు మరొకరు బట్టలు ఉతుక్కుని, స్నానం చేసేందుకు ప్రాణహిత నదికి వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు స్వప్న, వెంకటమ్మ నదీ ప్రవాహానికి కొట్టుకుపోయినట్లు తెలిపారు. కాగా, వీరి కోసం మహారాష్ట్ర పోలీసులు పడవల సహాయంతో జాలర్లు నదిలో గాలిస్తున్నారు. వీరువురు గ్రామాల్లో తిరుగుతూ వంటపాత్రులు అమ్ముకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే బతుకుదెరువు కోసం మహారాష్ట్రలోని సిరొంచ ప్రాంతంలో సంచరించి బుధవారం సాయంత్రం ప్రాణహిత నదీ తీరంలో స్నానం చేస్తూ గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.

మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డ్రగ్స్ మాఫియాపై విచారణ కొనసాగుతోంది

11 మందికి చార్జ్‌షీటు ఇవ్వనున్నాం

ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్

కలెక్టరేట్ (వరంగల్ అర్బన్) : తెలుగు సినీ ఇండస్ట్రీని కుదిపేసిన డ్రగ్స్ మాఫియాపై విచారణ కొనసాగుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. వరంగల్ అర్బన్ జిల్లాకు బుధవారం వచ్చిన ఆయన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే 11మందిపై కేసులు పెట్టామని, 22మందిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.ఇంకా అనుమానితులను పిలిచి విచారిస్తున్నామని చెప్పారు. ఈ కేసుతో సంబంధం ఉన్న వారికి నోటీసులు జారీ చేస్తున్నామని వివరించారు. వారానికి ఒక కేసు చొప్పున ఆధారాలు సేకరిస్తున్నామన్నారు. పూర్తి ఆధారాలు సేకరించిన అనంతరం నవంబర్ చివరిలో గాని డిసెంబర్ 15వ తేదీ నాటికి 11మందిపై చార్జ్‌షీట్ సిద్ధం చేస్తామని ఆయన వివరించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో డ్రగ్స్, గుడుంబాను వందశాతం కట్టడి చేస్తామన్నారు. ఉమ్మడి వరంగల్‌ను గుడుంబా రహిత జిల్లాగా మారుస్తామని అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. గుడుంబా వృత్తి వీడిన 1090 మందిని గుర్తించి పునరావాస చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనలో రాష్ట్రంలోనే వరంగల్ రూరల్ జిల్లా అగ్రస్థానంలో ఉండగా వరంగల్ అర్బన్, జనగామ జిల్లాలు గుడుంబాను వంద శాతం నియంత్రించగలిగాయన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అక్టోబర్ 1, 2015 నాటికి గుడుంబా ప్రభావిత గ్రామాలు 699 ఉండగా ఈ రోజు వరకు 640గ్రామాల్లో పూర్తి స్థాయిలో నియంత్రించినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే 7,966 గుడుంబా కేసులను గుర్తించగా, వాటి ద్వారా 6,979 మందిని అరెస్టు చేశామన్నారు. 62,696 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేయగా, 7,53,494 లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అకున్ సభార్వాల్

గుడుంబా రహిత జిల్లాగా మారుస్తాం

గంజాయి రవాణాను నిర్మూలించాలి

ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్



అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అకున్ సబర్వాల్

కలెక్టరేట్ (వరంగల్ అర్బన్) : ఉమ్మడి వరంగల్‌ను గుడుంబా రహిత జిల్లాగా మారుస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. ఇప్పటికే 98 శాతం గుడుంబా తయారీ, రవాణా, సరఫరా నియంత్రించామని అన్నారు. వరంగల్ అర్బన్ జిల్లాకు బుధవారం వచ్చిన ఆయన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా గుడుంబానియంత్రణ వివరాలు తెలుసుకున్నారు. బెల్లం రవాణాపై అడుగగా అధికారులు జిల్లాలో ఎక్కువగా లేదన్నారు.

ఈసందర్భంగా అకున్ సబర్వాల్ మాట్లాడుతూ వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో 75మండలాలు, 1,398 గ్రామాలు, 11ఎక్సైజ్ స్టేషన్‌లు ఉన్నాయని తెలిపారు. 252 రిటైల్ మద్యం దుకాణాలు, 103 బార్‌లు ఉన్నట్లు చెప్పారు. అలాగే వీటి నియంత్రణకు 272 మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. నిరంతరం తనిఖీలు నిర్వహించి గుడుంబాను వంద శాతం నిర్మూలించాలన్నారు. గుడుంబా అమ్ముతున్న 7,534 మంది బైడోవర్, 226 మందిపై బ్రీచ్ కేసులు, ఆరుగురిపై పీడీ యాక్టు ప్రయోగించినట్లు ఎక్సైజ్ అధికారులు అకున్ సబర్వాల్‌కు తెలిపారు. ఇందుకు స్పందించిన ఆయన మాట్లాడుతూ గంజాయి రైళ్లలో ఎక్కువ రవాణా అవుతున్నట్లు దృష్టికి వచ్చిందని, రైల్వే అధికారులను సమన్వయ పర్చుకుని కట్టడి చేయాలన్నారు. అలాగే గుడుంబా బాధిత కుటుంబాలకు ఉపాధి కల్పించాలని సూచించారు.

అవగాహన కల్పించాలి..

జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యార్థులు ఎక్కువ మత్తుపదార్థాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అకున్ సబర్వాల్ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కళాశాలల్లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వాడకంపై అవగాహన కల్పించాలని సూచించారు. బెల్ట్‌షాపులను గుర్తించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం అనంతరం బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సమావేశంలో ఐదు జిల్లాల ప్రొహిబిషన్ అధికారులు పి.బాలస్వామి, మహిపాల్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రూరల్ ఒలంపిక్ క్రీడలు

కాజీపేట(వరంగల్ అర్బన్ జిల్లా): కాజీపేటలోని రైల్వే స్టేడియంలో ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్న రెండో రూరల్ ఒలంపిక్ జిల్లా బాలబాలికల క్రీడల పోస్టర్‌ను ఆ స్టేడియంలో ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బ రాము బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఈ నెల 18, 19 తేదీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, లెగ్‌క్రికెట్, అథ్లెటిక్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో 14, 17, 19, 22 సంవత్సరాల బాలబాలికలు పాల్గొనవచ్చని అన్నారు. ఇతర వివరాలకు 8686741634 సెల్ నెంబర్‌కు సంప్రదించాలని ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి రాము కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కార్యదర్శి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పహణీలతో రుణాలు పొందిన ఐదుగురిపై కేసు

దుగ్గొండి(వరంగల్ రూరల్ జిల్లా) : నకిలీ పహణీలతో బ్యాంకు అధికారులను మోసం చేసి పంట రుణాలు పొందిన ఐదుగురు వ్యక్తులపై బుధవారం కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. దుగ్గొండి మండలం మందపల్లిలోని కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో 2014-15లో పీజీతండాకు చెందిన లావుడ్య రాములు రూ.45 వేలు, శాంతమ్మ రూ.85వేలు, జుమికిలాల్ రూ.65వేలు, నూనావత్ రాజు రూ.70వేలు, రాజు రూ.80 వేలు నకిలీ పహణీలను పెట్టి పంట రుణాలు పొందారన్నారు. అప్పటి మేనేజర్ నాగేశ్వర్‌రావు వీరిపై నర్సంపేట కోర్టుకు ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకోవాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు.

గ్రామీణ తపాలా సిబ్బంది సమ్మె షురూ

● గ్రామాల్లో నిలిచిపోయిన తపాలా సేవలు ● వరంగల్ డివిజన్‌లో 196 తపాలా శాఖల మూత



వరంగల్ హెడ్‌పోస్టాఫీసు ఎదుట ధర్నా చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

గిర్మాజిపేట(వరంగల్): గ్రామీణ తపాలా సిబ్బందికి 8 గంటల పని విధానంతో సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, ఢిల్లీ, మద్రాసు క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్ తీర్పుల మేరకు గ్రామీణ డాక్ సేవక్‌లకు పెన్షన్ మంజూరు చేయాలని తదితర డిమాండ్ల సాధనకోసం గ్రామీణ తపాలా సిబ్బంది బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ జాతీయ స్థాయిలో ఇచ్చిన పిలుపు మేరకు గ్రామీణ తపాలా సిబ్బంది సమ్మెలోకి వెళ్లటంతో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని గ్రామీణ తపాలా కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో జిల్లా కేంద్రాలు, ప్రధాన, సబ్ తపాలా కార్యాలయాల నుంచి గ్రామీణ తపాలా కేంద్రాలకు ఉత్తరాల బట్వాడాను అధికారులు నిలిపివేశారు.

వరంగల్‌తపాలా డివిజన్ పరిధిలోని వరంగల్, మహబూబాబాద్, నర్సంపేట ప్రాంతాలలో మొత్తం 302 గ్రామీణ తపాలా శాఖలకుగాను 196 శాఖలు మూతపడ్డాయి. సమ్మెలో భాగంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ తపాలా డివిజన్ పరిధిలోని గ్రామీణ డాక్ సేవక్‌లు వరంగల్ ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం వేతనాలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు గ్రామాలకు చేరుస్తున్నా గ్రామీణ డాక్ సేవక్‌ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే తాము సమ్మె చేస్తున్నామని, సత్వరం తమ డిమాండ్లను అమోదించాలని రాజేందర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ వరంగల్ డివిజన్ అధ్యక్షుడు ఖాదర్ హుస్సేన్, కార్యదర్శి ఎ.రవీందర్, సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, సభ్యులు డి.ప్రశాంత్, ఎం.రాము, టి.సత్తయ్య, నర్సింహరాజు, స్మాయిల్, జహంగీర్, సుదర్శన్, ఎండి.పాషా, గ్రామీణ డాక్ సేవక్‌లు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు..

డివిజనల్ సూపరింటెండెంట్ నర్సింహరాజు

గ్రామీణ డాక్ సేవక్‌ల నిరవధిక సమ్మెతో బుధవారం నుంచి వరంగల్ డివిజన్ పరిధిలో 196 గ్రామీణ తపాలాశాఖలు మూతపడ్డాయి. ప్రస్తుతం ఈ శాఖల పరిధిలో తపాలా సేవలు నిలిపివేశాం. సమ్మెను దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ వేతనాలు, ఆసరా పింఛన్లు, మెయిల్స్ అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం.

గడువులోగా మేడిగడ్డ పనులు పూర్తిచేయాలి

బ్యారేజీ పనులను సందర్శించిన సీఎంవో అడిషనల్ సెక్రటరీ స్మితా సబర్వాల్



మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న స్మితా సబర్వాల్

మహదేవపూర్(జయశంకర్ జిల్లా) : తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మహదేవపూర్ మండల పరిధిలోని మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్న బ్యారేజీ పనులను సీఎంవో అడిషనల్ సెక్రటరీ స్మితా సబర్వాల్ పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజీ క్యాంపులో బుధవారం ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బ్యారేజీ నిర్మాణ స్థలం మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండడంతో బ్యారేజీ భద్రతకు చేపట్టిన చర్యలపై ఆరాతీశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధతో ఉన్నారని, నిర్ధేశించిన గడువులోగా పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా బ్యారేజీకి అవసరమైన భూసేకరణ చేసి పనులను వేగవంతం చేయాలని అన్నారు. బ్యారేజీ డిజైన్లను పరిశీలించిన స్మితా సబర్వాల్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిర్మాణ ప్రదేశానికి వెళ్లి పనులను సందర్శించారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ డి.అమయ్‌కుమార్, ప్రాజెక్టు సీఈ వెంకటేశ్వర్లు, ఎస్పీ భాస్కరన్, భూపాలపల్లి ఆర్డీవో వీరబ్రహ్మాచారి, ఈఈ ఓంకార్‌సింగ్, కాటారం డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్, సీఐ రమేష్, అధికారులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగల అరెస్టు

6క్వింటాళ్ల రాగి వైరు, 29 స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్టు.. పరారీలో ఒకరు

బయ్యారంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి



స్టేషన్‌లో నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

బయ్యారం(మహబూబాబాద్ జిల్లా) : జల్సాలకు అలవాటుపడి నాలుగు జిల్లాల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను బయ్యారంలో బుధవారం పోలీసులు అరెస్టుచేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి నిందితుల అరెస్టు చూపుతూ వివరాలు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం సుదిమళ్లకు చెందిన కుందూరి అనిల్‌రెడ్డి, మర్రిగూడెం గ్రామానికి చెందిన కుంజ శేఖర్ స్నేహితులు. అనిల్‌రెడ్డి ఎలక్ట్రికల్ విభాగంలో డిప్లొమా చేసి ఇల్లందులోని ఓ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ షాపులో పనిచేసేవాడు. ఈ క్రమంలోనే కుంజ శేఖర్‌తో ఏర్పడిన పరిచయంతో దొంగతనాలకు పన్నాగం పన్నారు. సుమారు 6 మాసాల వ్యవధిలో మహబూబాబాద్, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలో 59 ట్రాన్స్‌ఫార్మర్లకు చెందిన కాపర్‌వైరును అపహరించారు. సులువుగా విక్రయించేందుకు ఇంటి వద్దనే కరగబోసి బిల్లలుగా మార్చేవాడు. దాదాపు 6 క్వింటాళ్ల బరువు గల కాపర్ వైరు బిల్లలను ఆటోలో ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా.. గార్ల ఎస్సై వంశీధర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో బుధవారం పట్టుబడ్డట్లు తెలిపారు.

సెల్‌ఫోన్ల చోరీ నిందితుడి అరెస్టు...

బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందిన దాట్ల మధుసూదన్ కూలి పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ క్రమంలోనే జల్సాలకు అలవాటు పడిన మధుసూదన్ గతంలో రెండుమార్లు సెల్‌ఫోన్ల చోరీ కేసులో జైలుకు వెళ్లివచ్చాడు. మధుసూదన్ అదే గ్రామానికి చెందిన 8మంది ప్రోత్సాహంతో నిత్యం రైల్వే ప్రయాణికులను టార్గెట్‌గా చేసుకొని చాకచక్యంగా ఫోన్లను అపహరించి ఇచ్చేవాడు. అలా అపహరించిన మొత్తం 29 స్మార్ట్‌ఫోన్ల విలువ సుమారు రూ.3లక్షల వరకు ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. కాగా,ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్‌వైరు, సెల్‌ఫోన్లు అపహరించిన అనిల్‌రెడ్డి, శేఖర్, మధుసూదన్‌పై పీడీ యాక్టు కేసు నమోదు చేయనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. అనిల్‌రెడ్డి, మధుసూదన్‌లను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో గార్ల ఎస్సై వంశీధర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

లోక్‌సత్తా పార్టీ వరంగల్ అర్బన్ అధ్యక్షుడిగా జగదీశ్వర్‌రావు

హైదరాబాద్ : లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నందిపేట రవీందర్ రాష్ట్ర కార్యవర్గాన్ని, జిల్లా అధ్యక్షులను ప్రకటించారు. హైదరాబాద్ కొత్తపేటలోని లోక్‌సత్తా కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. పార్టీ మాజీ అధ్యక్షుడు పాండురంగారావును జాతీయ కమిటీకి సిఫారసు చేశామని తెలిపారు. అనంతరం ఆయన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అల్లేని నిఖిల్, ఉపాధ్యక్షుడిగా పూడూరి శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఎ.జయంత్‌రావు, అధికార ప్రతినిధులుగా జిన్నేపల్లి శ్రీనివాసరెడ్డి, బాలస్వామి తదితరులు నియమితులయ్యారు. అదేవిధంగా వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా జగదీశ్వర్‌రావును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ పేర్కొన్నారు.

మంత్రి చందూలాల్‌కు తీవ్ర అస్వస్థత

నాలుగు రోజులుగా కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : వైరల్ ఫీవర్, కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రాష్ట్ర గిరిజన, పర్యాటక శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ ఆస్పత్రిలో చేరారు. నాలుగు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురైన చందూలాల్‌ను కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా ఆస్పత్రి వర్గాలు వైద్యసేవలందిస్తున్నారు. అయితే మంత్రి కోలుకుంటున్నారని, ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జి చేసే అవకాశాలు ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా ఉన్న మంత్రి చందూలాల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేవారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరడంతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బీపీ.ఆచార్య మహబూబాబాద్ జిల్లాలో జాతీయ జెండా ఆవిష్కరించారు. కాగా, కిమ్స్ ఆస్పత్రిలో మంత్రి చందూలాల్ క్షేమంగా ఉన్నారని పీఏ ప్రవీణ్ తెలిపారు.

నేడు టెక్స్‌టైల్ పార్క్ స్థలాన్ని సందర్శించనున్న దక్షిణ కొరియా ప్రతినిధులు



హెలిప్యాడ్‌ను తయారు చేయిస్తున్న అధికారులు

సంగెం (వరంగల్ రూరల్ జిల్లా) : జిల్లాలోని సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో గలచింతలపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న మెగా టెక్స్‌టైల్ పార్క్ స్థలాన్ని పరిశీలించడానికి గురువారం దక్షిణ కొరియా దేశానికి చెందిన అధికారులు వస్తున్నట్లు వరంగల్ రూరల్ ఆర్డీవో మహేందర్‌జీ తెలిపారు. ఈ నేపథ్యంలో చింతలపల్లిలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. దక్షిణ కొరియా ప్రతినిధుల బృందం టెక్స్‌టైల్ పార్క్‌కు హెలిక్యాప్టర్ ద్వారా చేరుకుంటారని తెలిపారు. ఇక్కడి భూములు, పంటల వివరాలతో పాటు మెగా టెక్స్‌టైల్‌కు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుంటారని చెప్పారు. 1190 ఎకరాల్లో టెక్స్‌టైల్ పార్క్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.11,521 కోట్లతో భారీ పెట్టుబడులతో ఈ ప్రాంతంలో పరిశ్రమలను నెలకొల్పేందుకు ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులను సైతం ఆహ్వానించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆర్డీవో మహేందర్‌జీ వివరించారు. ఈ కార్యక్రమంలో సంగెం, గీసుగొండ తహసీల్దార్లు సత్యనారాయణ, శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్ రాథోడ్ పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న సెర్ప్ ఉద్యోగులు

సెర్ప్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

సుబేదారి(హన్మకొండ) : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెకు దిగారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న మండల సమాఖ్య అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో బుధవారం సమావేశమై సమ్మె చేయాలని నిర్ణయించారు. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు పుష్పలత మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె చేస్తున్నామని తెలిపారు. ప్రతీ మండల సమాఖ్యలో అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్ ఉంటారన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడానికి క్షేత్ర స్థాయిలో వీరే

సమ్మెబాట పట్టిన ఉద్యోగులు

కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు. వీరంతా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, పనికి తగిన ఫలితం రావడం లేదన్నారు. ఇప్పటికైనా ఉద్యోగులకు సెర్ప్ హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, ఉద్యోగులకు కనీస వేతనం రూ.18,500, అటెండర్లకు రూ.10,500 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య బీమా, హెల్త్‌కార్డులు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు.

ఈ సమ్మె కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సారయ్య, కోశాధికారి సుకిని రాజేశ్వరి, రేవతి, కిశోర్, క్రాంతి, సరస్వతి, ఇందిర, నాగరాజు, 5జిల్లాల కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, అటెండర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆ రైళ్లెప్పుడూ ఆలస్యమే..

● రైట్ టైంకు వస్తే రికార్డే ● శాతవాహన, గోల్కొండ, సింగరేణి నిత్యం లేటే.. ● అసహనానికి గురవుతున్న ప్రయాణికులు

కేసముద్రం (మహబూబాబాద్ జిల్లా) : ఏదైనా రైలు ఒకటి, రెండు రోజులు ఆలస్యంగా వస్తే ఏదోసమస్య ఉందనుకుంటాం. అయితే కొన్ని రైళ్లు మాత్రం నిత్యం ఆలస్యంగా నడుస్తూ ప్రయాణికుల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. ఆ రైళ్ల కోసం నిత్యం వందలాది కళ్లు ఎదురుచూస్తుంటాయి. కళ్లు కాయలుకాస్తున్నా..కాళ్లు లాగుతున్నా..పిల్లలు ఏడుస్తున్నా..సరే అవి సమయానికి రావు.. ఎప్పుడూ ఆలస్యమే... అదే వాటి రైట్ టైం. సంవత్సరం పొడవునా రైట్‌టైంకు వచ్చిన రోజులను ఒక రికార్డుగా నమోదు చేయొచ్చంటే అతిశయోక్తి కాదు. అవే విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే శాతవాహన(12713) సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, గుంటూరు నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే గోల్కొండ(17201) ఎక్స్‌ప్రెస్, సిర్పూర్‌కాగజ్‌నగర్ నుంచి భద్రాచలం రోడ్‌కు వెళ్లే సింగరేణి(57124) ఫాస్ట్‌ప్యాసింజర్ రైళ్లు.

ఈ రైళ్లు సంవత్సరంలో ఒకటి, రెండు రోజులు మాత్రమే కేసముద్రం, మహబూబాబాద్, వరంగల్ రైల్వేస్టేషన్లకు రైట్‌టైంకు వచ్చిన సందర్భాలు ఉండడం గమనార్హం. సికింద్రాబాద్ వెళ్లే శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, కేసముద్రంలో ఉదయం 8.38, గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఉదయం 9.28 గంటలకు రైట్‌టైంగా రైల్వే అధికారులు నిర్ణయించారు. కేసముద్రం రైల్వే స్టేషన్‌కు శాతవాహన, గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లు ఏనాడు ఆ సమయానికి రాలేదని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు.



కేసముద్రంకు గంట ఆలస్యంగా 10.30కు వచ్చిన గోల్కొండ ఎక్స్‌ప్రెస్(ఫైల్)

గంటల తరబడి ఆలస్యంతో 'సింగరేణి'

ఇక సాయంత్రం భద్రాచలం రోడ్ వెళ్లే సింగరేణి ఫాస్ట్‌ప్యాసింజర్ రైలు ప్రతీ రోజు 3 గంటల నుంచి 4 గంటలకు పైగా ఆలస్యంతో నడుస్తోంది. మహబూబాబాద్, కేసముద్రం ప్రాంతాలకు చెందిన వందలాది మంది ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రానికి వెళ్తారు. వీరంతా తిరుగు ప్రయాణంలో సింగరేణి ఫాస్ట్‌ప్యాసింజర్‌ను ఆశ్రయిస్తారు. ఈ రైలు వరంగల్ రైల్వే స్టేషన్‌లో సాయంత్రం 4.25 గంటలు రైట్‌టైం కాగా ఈ సమయానికి ప్రయాణికులు రైల్వేస్టేషన్‌కు చేరుకొని రైలు కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తొలుత గంట ఆలస్యమని, ఆ తర్వాత దఫాలుగా అర్ధగంట చొప్పున రైల్వే నోటీస్ బోర్డుపై పెంచుకుంటూ 3 నుంచి 4 గంటల ఆలస్యంతో నడుస్తోంది. ప్రతీరోజు ఆలస్యంగా వస్తుండడం కంటే ఆ సమయాన్ని కలుపుకొని రైళ్ల రైట్‌టైంలను సవరిస్తే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుంది. ఈ రైళ్లు నిత్యం ఆలస్యంగా నడుస్తుండడం రైల్వేశాఖ నిర్లక్ష్యమేనని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు స్పందించి ఉదయం శాతవాహన, గోల్కొండ, సాయంత్రం సింగరేణి రైళ్లు సరైన సమయానికి నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమయం వృథా అవుతోంది..

- చిదిరాల వసంతరావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి, కేసముద్రం



కేసముద్రం నుంచి నిత్యం వందలాది మంది ప్రజలు వరంగల్, సికింద్రాబాద్ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రైళ్లు ఆలస్యంగా రావడం వల్ల ఆయా పట్టణాల్లో నిర్వహించే కార్యకలాపాలపై ఆ ప్రభావం పడుతూ సమయం వృథా అవుతూ వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తోంది. రైళ్లను సరైన సమయానికి నడిపిస్తే అందరికి సౌకర్యంగా ఉంటుంది.

ఆహ్లాదం వైపు అడుగులు

హరిత పోలీస్ స్టేషన్‌గా బచ్చన్నపేట

బచ్చన్నపేట: బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌ను హరిత పోలీస్ స్టేషన్‌గా మార్చేందుకు పోలీసులు అధికారులు కృషి చేస్తున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జిల్లాలో 13 పీఎస్‌లు పనిచేస్తున్నాయి. పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దేందుకు రక రకాల మొక్కలు తీసుకువచ్చి నాటుతున్నారు. నీడనిచ్చే చెట్లతో పాటు, పండ్ల మొక్కలు, కలప, పూలు, సుగంధ ద్రవ్యాలకు సంబంధించిన మొక్కలను నాటి సంరక్షించేందుకు అవసర మైన చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు పక్కనే పోలీస్ స్టేషన్

ఆహ్లాదకర వాతావరణం కోసమే



- భరత్, ఎస్సై, బచ్చన్నపేట

ప్రశాంత వాతావరణంలోనే మంచి నిర్ణయాలు తీసుకునే వీలుంటుంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారు అడుగు పెట్ట గానే మంచి వాతావారణం ఆహ్వానం పలికేలా ఉండాలి. త్రెండ్లీ పోలీస్‌లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో పీఎస్‌ను హరితవనంలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం.



పచ్చదనం పర్చుకున్న బచ్చన్నపేట పోలీస్ స్టేషన్

ఉండటంతో మొక్కలు నాటి మోడల్ పీఎస్‌గా తయారు చేసి మిగతా పోలీస్‌స్టేషన్‌లకు ఇక్కడి ప్రణాళికను విస్తరించాల నేది తమ అభిమతమని పోలీస్ బాస్‌లు చెబుతున్నారు. పీఎస్‌కు వస్తే ఆలయానికి వెళ్లిన అనుభూతి కలిగేలా తీర్చిది ద్దుతామంటూ సాక్షాత్తు వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రకటించారు. ఇటీవల హరితహారంలో పాల్గొనేందుకు బచ్చ న్నపేట మండలం చిన్నరామనచర్ల శివారు గోపాల్‌నగర్‌కు



హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు

రోడ్డు భద్రత, రైల్వేస్ డీజీపీ టి. కృష్ణప్రసాద్ రాగా తాము పీఎస్‌లో చేపట్టబోయే కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు వివ రించారు. అలాగే జిల్లాలో హరితహారం విజయవంతం కావ టానికి పోలీస్ యంత్రాంగం తీవ్ర స్థాయిలో కృషి చేస్తోందని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మొక్కలు నాటడమే కాదు సంరక్షణలో సైతం ఆదర్శంగా నిలుస్తున్నారు. పోలీస్ స్టేషన్‌ను హరితనందనంగా తీర్చిదిద్దుకునే చర్యలు చేపట్ట డంపై ప్రజల నుంచి పోలీసులకు మంచి మార్కులు పడుతు న్నాయి. కాగా, జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్ ఇలాగే హరితవనంలా తీర్చిదిద్దితే 'వాడి వేడిగా' వచ్చే ఫిర్యాదు దారులకు పచ్చని వాతావరణం మానసిక సాంత్వన చేకూరుస్తుందనడంలో సందేహం లేదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఎండగట్టాలి

● సీపీఎం రాష్ట్ర నేత వెంకట్

జనగామ టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మతోన్మాద, ప్రజావ్యతిరేక విధానాలను ఎండ గట్టి పోరాటాలకు కార్యకర్తలు సన్నద్ధం కావా లని సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు బి.వెం కట్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి మోకు కనకారెడ్డి అధ్య క్షత వహించగా బి.వెంకట్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రజాసమస్యలు పట్టించుకోక కార్పొరేట్ సంస్థలకు దేశ సంపద దోచిపెడుతున్నాయ న్నారు. లౌకికవాద దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ మత పరమైన చిచ్చులేపేందుకు కుట్రలు చేస్తోంద న్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తుగ్లక్ పాల నతో ప్రజల బతుకు దుర్భరం అవుతోందన్నా రు. ఇలాంటి తరుణంలో సమరశీల పోరాటా లకు కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఉడుత రవి యాదవ్, నాయకులు గండి అంజయ్య, రాజు, సోమసత్యం, అంబటి సత్యనారాయణ, కావటి యాదగిరి, దుర్గాప్రసాద్, బి.గణేష్, చిట్యాల సోమన్న, బి.వెంకటేష్ పాల్గొన్నారు.

21 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

జనగామ, ఆంధ్రజ్యోతి : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 2016-17 విద్యాసంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు 2017 అక్టోబర్ 5వ తేదీ నుంచి జరిగే పరీక్షలకు సమయానికి పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు తత్కాల్ స్కీం కింద ఈ నెల 21 వరకు ఫీజు చెల్లించే అవకాశం కల్పించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తత్కాల్ ఫీజు కింద ఎస్ఎస్‌సీ పరీక్ష రాసే విద్యార్థులు రూ.500, ఇంటర్ విద్యార్థులు రూ.1000 చెల్లించి పరీక్షకు హాజరుకావాలన్నారు. వివరాలకు సంబంధిత కో-ఆర్డినేటర్‌ను సంప్రదించాలని కోరారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

వెస్ట్‌జోన్ డీసీపీ తేజావత్ వెంకన్న



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ తేజావత్ వెంకన్న

జనగామ టౌన్: ప్రతీ పండగను శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకో వాలని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ తేజావత్ వెంకన్న అన్నారు. జనగామ డీసీపీ కార్యాలయంలో బుధవారం వినాయకచవితి, బక్రీద్ పండగలను పురస్కరించుకుని శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పండగల నిర్వహణపై వివిధ మతాలు, పార్టీల నాయకులు, ప్రతినిధుల ద్వారా డీసీపీ అభిప్రాయాలు తెలుసుకున్నారు. గోవధ నిషేధ చట్టం, వినాయక మండపాల్లోని నిబంధ నలు వివరించారు. సమావేశంలో ఎస్సైలు పరమేశ్వర్, రవీందర్, మైనార్టీ నాయకులు మజీ బుర్ రహమాన్, దస్తగీర్, అజారుద్దీన్, మజార్ షరీఫ్, అన్వర్ షరీఫ్, అన్వర్, మసీఉర్ రహ మాన్, ఖాదర్ షరీఫ్, మునిసిపల్ వైస్ చైర్మన్ నాగారపు వెంకట్, బీజేపీ నాయకులు పవన్‌శ ర్మ, పిట్టల సత్యం, కాంగ్రెస్ నాయకుడు ధర్మపురి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా పాలనకు కేసీఆర్ చరమగీతం



కృష్ణాజీగూడెం సమావేశంలో మాట్లాడుతున్న రాజారపు ప్రతాప్

●ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో ఆయనే సాటి

● టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజారపు ప్రతాప్

చిలుపూర్ : యాభై ఏళ్ల ఆంధ్రా నాయ కుల పాలనను మూడేళ్లలోనే అంతమొం దించి చరమ గీతం పాడింది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాజారపు ప్రతాప్ అన్నారు. బుధవారం మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో ఆయన మాట్లాడుతూ మూడు సంవ త్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సీఎం కేసీఆర్ ఎన్నో ప్రజాకర్షక పథకాలను ప్రవేశ పెట్టి వాటిని అమలు పరుస్తున్నాడన్నారు. ప్రధానంగా దళితుల సంక్షేమం కోసం ప్రత్యే కంగా నిధులు కేటాయించడంతో పాటు విద్య, వైద్యం, తాగునీరు తదితర విషయాల్లో అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తుండడంపై ప్రజలు హర్షిస్తున్నార న్నారు. రానున్న సంవత్సర కాలంలోపే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు 'మిషన్' పథకాల ద్వారా తాగు, సాగునీరు దించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోం దన్నారు. నియోజకవర్గంలో దళిత, నిరుపేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిల సహకారంతో పాటుపడతానన్నారు. సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల రాజయ్య, సర్పంచ్ ఎర్రబెల్లి చేరాలు, ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ జైహింద్ రాజ్, మారపాక ఇస్సాక్, బిలు పూర్ గుట్ట బుగులు వెంకన్న ఆలయ డైరె క్టర్ సాదం నర్సింహులు, నాయకులు ఎండీ జానీపాషా, అరవింద రావు, మారపాక దయాకర్, సాదం వెంకన్న, సాదం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎల్‌సీడీ టీవీ బహూకరణ



కొడవటూరు పాఠశాలకు ఎల్‌సీడీ టీవీ బహూకరిస్తున్న సర్పంచ్ సతీష్ రెడ్డి

బచ్చన్నపేట: మండలంలోని కొడవ టూరు ప్రైమరీ పాఠశాలకు స్థానిక సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి రూ. 40 వేల విలువ గల ఎల్‌సీడీ టీవీని బహూకరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్ల కుండా ఇటీవల తల్లిదండ్రులు ప్రభుత్వ పా ఠశాలలకు పంపించటం శుభపరిణామమ న్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రభాకర్, రాము, శేఖర్‌రెడ్డి, పల్లపు కనకయ్య, కరికె క ర్ణాకర్, దండుగుల యాదగిరి, ఉపాధ్యాయు లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మైనారిటీలకు అండగా ఉంటా

పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి : ముస్లింలను అన్ని రంగాల్లో ఆదుకుంటానని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం పాలకుర్తికి చెందిన ముస్లింలు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే దయాకర్‌రావును కలిసి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దయాకర్ రావు మాట్లాడుతూ ముస్లింలకు షాదీముబారక్ పథకాలే కాకుండా, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. ఖబరస్థాన్ ఏర్పాటు కోసం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పేద మైనారిటీల పిల్లలకు మైనార్టీ పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో వహీద్, రాజ్‌మహ్మద్, సర్వర్, యాకూబ్ ఉన్నారు.

పోచమ్మ ఆలయంలో పూజలు...

మండలంలోని శాతపురం గ్రామంలో పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాతపురం గ్రామంపై తనకెంతో అభిమానమున్నదని గ్రామంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు కోటి రూపాయలతో డ్రైని ద్జాణం, తండాలకు సీసీ రోడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసే దుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి, వెంకటేష్, స్టీఫెన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేటు' ఫీజుల లెక్క తేలుద్ది..



- త్వరలో సీజీజీ వెబ్‌సైట్ ప్రారంభమయ్యే అవకాశాలు
- ప్రైవేటు స్కూళ్లు నిర్బంధంగా సమాచారాన్ని అందించాలనే నిబంధన
- తిరుపతిరావు కమిటీ నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ

జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు : 422
విద్యార్థులు : 1,25,000
వసూలు చేస్తున్న ఫీజులు (సంవత్సరానికి రూ.లలో)
నర్సరీ నుంచి యూకేజీ : 15000 - 18000
1, 2వ తరగతులు: 20,000
3 నుంచి 5వ తరగతి : 25,000
6 నుంచి 8వ తరగతి : 35,000
9 నుంచి 10వ తరగతి : 45,000 నుంచి 50,000
గురుకుల పాఠశాలలు
7వ తరగతి : 70,000
8వ తరగతి : 85,000
9, 10వ తరగతులు: 1.10 లక్షలు
అదనపు బాదుడు
డిజీ క్లాసులు : 4000
ఐఐటీ, మెడికల్, ఐఏఎస్ ఫౌండేషన్ : 30,000
బస్సు ఫీజు : 9,000
ఉపాధ్యాయులకు వేతనాలు(నెలకు)
ఎల్‌కేజీ, యూకేజీ : 3,000 - 5000
1 నుంచి 7వ తరగతి: 6,000 - 8000
8 నుంచి 10వ తరగతి : 10,000 - 12,000

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ప్రైవేటు పాఠశాలల నిలువుదోపిడీకి కళ్లెం వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. డిజీ, టెక్నో, ఐఐటీ ఫౌండేషన్ వంటి తోక పేర్లను చూపిస్తూ ఫీజులు దండుకుంటున్న పలు విద్యాసంస్థల ఆగడాలను అరికట్టే దిశగా పావులు కదుపుతోంది రాష్ట్ర సర్కారు. ఇందులో భాగంగా అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల వసూలు వివరాలతో ఒక డాటాబేస్‌ను రూపొందిస్తోంది. ఈ వెబ్‌సైట్ రూపకల్పనకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్(సీజీజీ) సహకారం తీసుకుంటోంది. ఈ వెబ్‌సైట్ త్వరలో ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాగా, దీని టెస్టింగ్ ప్రక్రియ నడుస్తోంది. ప్రాథమికంగా ఎంపిక చేసిన ఓ డజను ప్రైవేటు బడుల ఫీజు సమాచారాన్ని పొందుపరిచారు. అయితే ఈ వెబ్‌సైట్‌కు ఏ పేరుపెట్టాలనేది ఇంకా నిర్ణయించలేదు. డాటాబేస్‌కు అవసరమైన ఫీజుల వివరాలను ప్రైవేటు పాఠశాలల నుంచి నిర్బంధంగా సేకరించనున్నారు.

స్కూళ్లు అందించాల్సిన సమాచారమిదీ..

- ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థుల నుంచి తరగతులవారీగా వసూలు చేస్తున్న ఫీజులు.
- గత మూడేళ్లుగా ఏ తరగతికి ఎంతెంత ఫీజు వసూలుచేసేవారు.
- పాఠశాల ఉపాధ్యాయులకు ఇస్తున్న వేతనాలు.

ఫీజుల వివరాలు, ఆయా ఫీజుల ప్రాతిపదికన విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలన్నిటిని వెబ్‌సైట్‌లో పెట్టాలని ఆదేశించడం గమనార్హం. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రైవేటు పాఠశాలల ఫీజుల వివరాలను సేకరించేపనిలో పడింది.

బ్రాండ్ నేమ్ పేరిట బాదుడు

సొంత సిలబస్, కోర్సు స్ట్రక్చర్, ప్రాక్టీసింగ్ పుస్తకాలు, నోట్‌బుక్‌ల వ్యాపారం ఇలా ప్రతీదాన్ని వ్యాపారంగా మార్చుకున్నాయి కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు. తమ పాఠశాల బ్రాండ్ నేమ్, బ్రాంచీల సంఖ్యలను చూపించి ఏటా రూ.లక్ష నుంచి రూ.1.50 లక్ష దాకా పేరెంట్స్ నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. సంపన్న కుటుంబాల పిల్లల తల్లిదండ్రుల నుంచైతే ఏసీ తరగతులు, లగ్జరీ బస్సులు, మధ్యాహ్నం లంచ్‌బాక్సుల పేరిట వీలైనంత దండుకుంటున్నారు. ఇంటర్ మ్యాథ్స్‌ను 9, 10 తరగతుల్లోనే బోధిస్తాం మాది ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ అంటూ ఇంకొన్ని విద్యాసంస్థలు జేబులు నింపుకుంటున్నాయి.. సివిల్స్ ఫౌండేషన్ అంటూ పలు కార్పొరేట్ స్కూళ్లు హల్‌చల్ చేస్తున్నాయి.

సీబీఎస్ఈ బాటలో..

నెల క్రితం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) తనకు అనుబంధంగా ఉన్న అన్ని పాఠశాలల్లో వసూలు చేస్తున్న

సర్కారు చిత్తశుద్ధిపై సవాలక్ష సందేహాలు

ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల వసూలును నియంత్రించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలం అవుతుందా? అనే సందేహమూ అందరి మదిని తొలుస్తోంది. గతంలో ఇలాంటి ప్రయత్నాలు జరిగినా అవి సఫలం కాలేదు. ప్రత్యేక వెబ్‌సైట్ రూపకల్పన ద్వారా ఫీజుల సమాచారాన్ని కోరినా ప్రైవేటు పాఠశాలలు వాస్తవమైన సమాచారాన్ని అందిస్తాయా? అనేది పెద్ద సందేహమే. ఇచ్చిన సమాచారంలోని నిజానిజాలను నిర్ధారించే వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉందా? రాజకీయ, ఆర్థిక ప్రాబల్యం కలిగిన ప్రైవేటు విద్యాసంస్థలు ఇటువంటి పారదర్శక విధానాలను పక్కదారి పట్టించే అవకాశాలు ఉంటాయని పలువురు విశ్లేషిస్తున్నారు.

నివేదిక రూపకల్పనలో మీనమేషాలు

ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు బాదుడును నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించడానికి రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. ఆ కమిటీ ఇప్పటిదాకా నివేదికను సమర్పించకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ కమిటీ కాలపరిమితిని వరుసగా మూడుసార్లు పొడిగించారు. అయినా నివేదిక రూపకల్పన పూర్తికాలేదు. ప్రభుత్వం ప్రారంభించనున్న ఫీజుల వివరాల వెబ్‌సైట్‌ను విజయవంతంగా నిర్వహించాలంటే.. తిరుపతిరావు కమిటీ నివేదిక కీలకం కానుంది.

సర్వం 'ట్యాగింగ్'మయం

- జియోట్యాగింగ్‌తో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత
- ఫొటోలు, రూట్‌మ్యాప్‌లతో సమగ్ర సమాచారం ఆన్‌లైన్‌లో నిక్షిప్తం
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5వేల చెరువుల ట్యాగింగ్ పూర్తి

పరకాల(వరంగల్ రూరల్ జిల్లా)

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. అందులో భాగంగానే జియోట్యాగింగ్‌ను వినియోగంలోకి తెచ్చింది. ఒకటా ? రెండా? ప్రతీచోటా జియోట్యాగింగ్ మాటే వినిపిస్తోంది. హరితహారం మొక్కల లెక్కలను తేల్చడం దగ్గరి నుంచి మిషన్ కాకతీయ చెరువులు, ప్రభుత్వ భూముల వివరాల నమోదు దాకా ప్రతీ సమాచారం పక్కాగా జియో ట్యాగింగ్ ద్వారా నిక్షిప్తం అవుతోంది. త్వరలో రెవెన్యూశాఖలోనూ జియో ట్యాగింగ్ ప్రక్రియను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కథనమిది.

ప్రధానంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జియో ట్యాగింగ్‌ను అమలు చేస్తున్నారు. ప్రాథమిక దశలో చిన్ననీటి పారుదల విభాగంలో దీన్ని పరిచయం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6వేలకు పైగా చెరువుల్ని మిషన్ కాకతీయ పథకం కింద ఎంపికచేయగా, వాటిలో 5వేలను జియోట్యాగింగ్ చేశారు. మిగితా వెయ్యింటికీ చేయాలని ఆదేశాలు వచ్చాయి. ఇటీవల పరకాల, నర్సంపేట పట్టణాల్లో నిర్మించుకున్న ఇళ్లకు సైతం జియోట్యాగింగ్ చేశారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వాటి ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో పొందుపర్చారు.

'ఉపాధి' పనులన్నీ ట్యాగ్..

ఉపాధిహామీ పథకంలో భాగంగా అమలవుతున్న ప్రతీ పనిని అధికారులు జియోట్యాగ్ చేస్తున్నారు. ఉపాధికూలీలు చేసే పనులు, చెరువు పూడిక, జంగల్ కటింగ్, కాల్వల తవ్వకాలు, మరుగుదొడ్ల నిర్మాణాలను ముందస్తుగానే జియోట్యాగ్ చేస్తూ ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. జరిగిన పనులను బట్టి నిధులు మంజూరు చేస్తూ పనుల్లో నాణ్యత దెబ్బతినకుండా చూస్తున్నారు. అక్రమాలకు చెక్‌పెడుతున్నారు. ఒక్క వరంగల్ రూరల్ జిల్లాలోనే దాదాపు లక్షకు పైగా ఉపాధిహామీ పనులను జియోట్యాగింగ్ చేసినట్లు సమాచారం.

'రాయితీ'కి రక్షణకవచంలా.. : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పలు పథకాలకు సంబంధించిన రాయితీలను నేరుగా లబ్ధిదారులకు అందించేందుకు జియో ట్యాగింగ్ ఎంతో ఉపకరిస్తోంది. రాయితీపై ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు, ఇతరత్రా వాహనాలు అందించినప్పుడు జియో ట్యాగింగ్ చేస్తే అవినీతికి ఆస్కారం ఉండటం లేదు.

రోడ్డు పనుల వివరాలు నిక్షిప్తం: రోడ్ల నిర్మాణ పనులు చేపడితే అది కచ్చితంగా ఏ ప్రాంతంలో చేపట్టారు ? దానికోసం ఎంత మంది కూలీలను వినియోగించారు? ఎంత ఖర్చు చేశారు? అనే వివరాలతో పాటు పనుల ఫొటోలను జియో ట్యాగ్ చేస్తారు. ప్రభుత్వ నిధులతో నిర్మితమయ్యే మరుగుదొడ్ల నిర్మాణ స్థలం, కొలతలు, లబ్ధిదారుల వివరాలు, ఫొటోలను ట్యాగ్ చేస్తున్నారు. జియోట్యాగింగ్ పరిజ్ఞానం అన్నదాతల పాలిట అయాచిత వరంగా పరిణమిస్తోంది. దీంతో వారికి పలు ప్రయోజనాలు చేకూరనున్నాయి. వారి భూములను జియో ట్యాగ్ చేస్తే, సరిహద్దు తగాదాలకు ఫుల్‌స్టాప్ పడుతుంది.




ఇంటిపన్ను వసూళ్లకు ఊతం



జియోట్యాగింగ్ ద్వారా ఇంటిపన్నుల వసూలు పకడ్బందీగా జరుగుతుంది. అక్రమంగా కట్టుకున్న ఇళ్లను సైతం ఆన్‌లైన్ చేయడం ద్వారా పన్ను కట్టని ఇళ్లంటూ ఉండదు. దీంతో ప్రభుత్వానికి ఇంటిపన్ను ఆదాయం పెరుగుతుంది. ముమ్ముందుకు ప్రజలు ఇళ్లు కట్టుకునే సమయంలోనే జియోట్యాగ్ చేయించే అవకాశాలూ ఉంటాయి. ఈ ప్రక్రియ ద్వారా అక్రమ కట్టడాలకు చెక్‌పడుతుంది.

- రాజేశ్వర్, పరకాల నగర పంచాయతీ కమిషనర్



హైదరాబాద్-హన్మకొండ జాతీయ రహదారి పక్కన అనుమతులు లేని వెంచర్

జిల్లా పరిధిలో 'రియల్' కబ్జాకోరుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. నిబంధనలకు విరుద్ధంగా పలువురు ఇష్టారాజ్యంగా వెంచర్లు చేస్తూ వ్యవసాయ భూములను ప్లాట్లుగా చేసి విక్రయించి కోట్లు గడిస్తున్నారు. జనగామ మునిసిపల్ పరిధిలో నెలకొన్న పరిస్థితిపై వివరాలివీ..

- వ్యవసాయ భూముల్లో వెలుస్తున్న 'రియల్' వెంచర్లు
- అక్రమ లేఔట్లతో ప్లాట్ల క్రయ,విక్రయాలు
- జనగామ మునిసిపల్ ఖజానాకు గండి
- అధికారుల ప్రేక్షకపాత్ర

నిబంధనలే ఔట్

జనగామలో స్థిరాస్తి వ్యాపారుల ఆగడాలు

జనగామ, ఆంధ్రజ్యోతి

జనగామ మునిసిపల్ పరిధిలో భవనం నిర్మించాలన్నా.... కాలనీలు ఏర్పాటు చేయాలన్నా లే ఔట్‌లు ఉండాలి. ఆ మేరకే సదరు లేఔట్‌కు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. గతంలో మునిసిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లోనూ చేసుకోవచ్చు. సర్వే నెంబర్ నుంచి విస్తీర్ణం దాకా సమగ్రంగా వివరాలు పొందుపరుస్తూ నిర్ణీత రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఇది అధికారులు పరిశీలించిన అనంతరం పట్టణ ప్రణాళిక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి, నివేదిక సమర్పిస్తారు. అనంతరం దరఖాస్తుదారుడికి లేఔట్ అనుమతి లభిస్తుం. ఆతర్వాతే భవన నిర్మాణానికి వీలు కలుగుతుంది. అనుమతులు తీసుకోకుంటే సంబంధీకులపై చర్యలు తీసుకునే అధికారం పట్టణ ప్రణాళిక అధికారులకు ఉంటుంది. కానీ జనగామ మునిసిపల్ పరిధిలో నిబంధనలు తూచ్ అనే పరిస్థితి నెలకొంది. ఇష్టారాజ్యంగా వెంచర్లు చేసి అమ్మేస్తున్నారు.

కాసుల కక్కుర్తితో అధికారుల మౌనం

జనగామ మునిసిపాలిటీ పరిధిలో ఒకటి రెండు మినహా లేఔట్‌లు లేని అనధికార వెంచర్లే అధికం. పంట పొలాలను చదునుచేసి అనుమతులు లేకుండానే ప్లాట్లుగా చేస్తున్నారు. ప్లాట్లు కొన్నవారు ఇంటిని నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అనుమతి లేకున్నా ప్లాట్లు చేసి అమ్ముతూ కొనుగోలుదారుల కంట్లో కారం కొడుతున్నారు. ఈ రియల్ దందా గురించి అధికారులకు తెలిసినా కాసుల కక్కుర్తితో మౌనం వహిస్తున్నారు.

పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా...

వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేస్తే, వాటిని రియల్ వ్యాపారానికి, ఇతరాత్ర అవసరాలకు వినియోగించడానికి వీల్లేదు. కొందరు దరఖాస్తు చేసి అనుమతులు రాకుండానే వ్యాపారం చేస్తున్నారు. మరికొందరు అనుమతులు మాకేల? అంటూ "మూడు వెంచర్లు, ఆరు ప్లాట్లు"గా వ్యాపారం కొనసాగిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అడ్డుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడిపోతున్నారు. గ్రామాల్లోనైతే పలువురు సర్పంచ్‌లు కూడా వాటాలు తీసుకుంటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు.

జిల్లాకేంద్రం చుట్టూ అక్రమ లేఔట్‌లే

- జనగామ జిల్లా కేంద్రంగా ఆవిర్భవించిన తరువాత భూముల ధరలకు రెక్కలొచ్చాయి.
- అప్పటివరకు చదరపు గజానికి రూ.1000 కూడా ధరలేని భూములు ప్రస్తుతం రూ.5వేల నుంచి రూ.10 వేల దాకా ధర పలుకుతున్నాయి.
- ఎకరం భూమి ధర గతంలో రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల దాకా ఉండగా, ప్రస్తుతం అది రూ.6 లక్షల నుంచి రూ.15 లక్షలకు చేరింది.
- మునిసిపల్ పరిధిలోని సుమారు 40 వెంచర్లలో రెండు మినహా మిగతా వన్నీ అనుమతులు లేనివే కావడం గమనార్హం.

హన్మకొండ రోడ్డులో..

హన్మకొండ రోడ్డులో జాతీయ రహదారి పక్కన, పెంబర్తి సమీపంలో జాతీయ రహదారికి ఇరువైపులా, లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామదారిలో ఇరువైపులా, వడ్లకొండ బైపాస్ రోడ్డు పక్కన ఎలాంటి అనుమతులు లేకుండానే వ్యవసాయ భూములను చదును చేసి ప్లాట్లుగా మార్చి గజాల చొప్పుల విక్రయిస్తూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. కొంత మంది చెరువు శిఖం పట్టా భూముల్లో అక్రమంగా వెంచర్లు చేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు కూడా ఆక్రమించుకుంటున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోంది.

నిబంధనలను తుంగలో తొక్కుతూ..

- రైతుల నుంచి వ్యవసాయ భూములు కొని ఏర్పాటుచేసే అక్రమ వెంచర్లలో ఒక్క సౌకర్యమూ ఉండటం లేదు. ఒక్క నిబంధనా అమలుకావడం లేదు.
- ఇలాంటి వెంచర్లలో రోడ్లు కేవలం 20 అడుగుల వెడల్పుతోనే వేస్తున్నారు. వాస్తవానికి 40 అడుగుల రోడ్లు ఉండాలి.

నోటీసులు జారీ చేశాం



జనగామ జిల్లాకేంద్రం పరిసరాల్లో, మునిసిపల్ పరిధిలో అక్రమంగా వెంచర్లు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేశాం. లే ఔట్ లేకుండా వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి వాటిని విక్రయించడం నేరం. వ్యాపారులు అన్ని అనుమతులు పొంది, నిబంధనల మేరకు లేఔట్ రూపొందించి ప్లాట్ల విక్రయం జరపాలి. లేకుంటే ఇబ్బందులు తప్పవు.

- ఈశ్వరయ్య, మునిసిపల్ కమిషనర్, జనగామ

- మురుగునీటి కాలువల నిర్మాణం, విద్యుద్దీకరణ పనులు చేపట్టడంలేదు.
- ప్రధానంగా స్థానిక సంస్థకు 10 శాతం స్థలాలను కేటాయించడంలేదు. గ్రీన్‌బెల్ట్ కోసం కొంత స్థలాన్ని వదలడం లేదు.
- కొన్ని వెంచర్లలో గ్రామ పంచాయితీలకు కేటాయించిన స్థలాలను ఆ తరువాత అమ్మేశారు. ఆ స్థలాలు ఎక్కడున్నాయనే విషయంపై అధికారుల వద్ద కూడా ఎలాంటి రికార్డులుండవు.



ఇక అవిశ్వాసపు 'పంచాయతీ'

- ముగిసిన నాలుగేళ్ల పాలన
- ఉపసర్పంచ్ స్థానాలకు అవిశ్వాస తీర్మానాల బెడద
- పార్టీ మారిన వారిపై నజర్
- రాబోయే ఎన్నికల్లో చక్రం తిప్పే దిశగా అడుగులు
- పల్లెల్లో జోరందుకున్న రాజకీయ బేరసారాలు

పల్లెల్లో ఇక కొత్త 'పంచాయతీ' మొదలు కానుంది. పంచాయతీ పాలకవర్గానికి నాలుగేళ్లు నిండటంతో అవిశ్వాస తీర్మానాలు పెట్టేందుకు రాజ్యాంగబద్ధ హక్కు లభించింది. అయితే ప్రజల ద్వారా నేరుగా ఎన్నికైన సర్పంచ్‌లపై అవిశ్వాసం పెట్టే వీల్లేదు.. కానీ వార్డు సభ్యుల ద్వారా ఎన్నికైన ఉపసర్పంచ్‌పై మాత్రం అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం వార్డుసభ్యులకు దక్కిందిప్పుడు. దీంతో ఇన్నాళ్లూ స్తబ్దంగా ఉన్న పల్లె రాజకీయం ఉపసర్పంచ్‌లపై అవిశ్వాస తీర్మానాలతో రసవత్తరంగా మారనున్న నేపథ్యంలో కథనమిది.

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

జయశంకర్ జిల్లాలో 274 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటిలో రిజర్వేషన్లపై కోర్టుకెక్కడంతో మంగపేట మండలంలోని 18 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగలేదు. మిగతా 256 పంచాయతీల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లతో పాలకవర్గాలు కొలువుదీరాయి. గతంలో రెండున్నరేళ్ల సేవాకాలం పూర్తి చేసుకున్న ఉపసర్పంచ్‌లపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు వీలుండేది. కాగా, 2004 సంవత్సర కాలంలో అప్పటి సీఎం వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఈ నిబంధనల్లో మార్పు తెచ్చారు. గ్రామపంచాయతీల్లో చీటికిమాటికి అవిశ్వాస తీర్మానాల వల్ల పరిపాలన పట్టాలు తప్పుతోందని భావించి నాలుగేళ్లు పూర్తయిన తర్వాతే అవిశ్వాసం పెట్టేలా కొత్త చట్టం ప్రవేశపెట్టారు అప్పట్లో. ఈ నిబంధన 2006 నుంచి జరుగుతున్న పంచాయతీ ఎన్నికలకు వర్తిస్తూ వస్తోంది. 2012 జూలై, ఆగస్టు నెలల్లో జయశంకర్ జిల్లాలో సర్పంచ్‌లు, వార్డుసభ్యులకు ఎన్నికలు జరిగాయి. ఆగస్టు 6 నాటికి జిల్లాలోని గ్రామ పంచాయతీల పాలకవర్గాలకు నాలుగేళ్లు నిండాయి. దీంతో అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు చట్టపరమైన అవకాశం ఏర్పడింది.

తీర్మానం నుంచి అవిశ్వాసం దాకా..

- ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చేందుకు మెజార్టీ వార్డుసభ్యుల తీర్మానం అవసరం.
- ఉదాహరణకు ఒక గ్రామపంచాయతీలో 15 మంది వార్డుసభ్యులు ఉంటే 8 మంది ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అనుకూలంగా తీర్మానం చేయాలి. ఉపసర్పంచ్‌పై ఎందుకు అవిశ్వాస తీర్మానం పెడుతున్నారో ఒక లేఖలో పేర్కొంటూ మెజార్టీ వార్డుసభ్యులు సంతకం చేసి ఆర్డీవోకు సమర్పించాలి.
- ఆర్డీవో సదరు వార్డుసభ్యులు చేసిన సంతకాలు నిజమో.. కాదో అనే దానిపై విచారణ జరిపిస్తారు. ఈ నివేదిక ఆధారంగా పంచాయతీ అధికారులకు సమాచారం అందిస్తారు.
- సంబంధిత పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా అవిశ్వాస తీర్మానాన్ని పర్యవేక్షిస్తారు.
- గ్రామపంచాయతీ పాలకవర్గం సమావేశం ఏర్పాటు తర్వాత మెజార్టీ సభ్యులు సమావేశంలో పాల్గొంటేనే కొనసాగుతుంది.
- సమావేశంలో పాల్గొన్న సభ్యుల్లో మెజార్టీ సభ్యులు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేస్తే ఉపసర్పంచ్‌పై వేటు పడుతుంది.
- ఒకవేళ ఎవరైనా సభ్యులు మనస్సు మార్చుకుని అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఓటు వేస్తే అవిశ్వాసం వీగిపోయినట్లుగా ప్రకటించి సదరు ఉపసర్పంచ్‌నే కొనసాగిస్తారు.
- ఈ వ్యవహారమంతా వార్డుసభ్యులు ఆర్డీవోకు అవిశ్వాస తీర్మానం ప్రతులు అందించిన నెలరోజుల్లో పూర్తి చేసే అవకాశం ఉంటుంది.

ఎత్తుకు పైఎత్తులు వేస్తూ..

వచ్చే ఏడాది ఆగస్టులో జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అంతకుముందే కొత్తగా తండాలు, శివారు పల్లెలు గ్రామపంచాయతీ హోదా పొందే అవకాశం ఉంది. వీటితో గ్రామపంచాయతీల సంఖ్య ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరింత పెరగనుంది. ఇప్పటివరకు ఉపసర్పంచ్‌లకు పెద్దగా ప్రాధాన్యం లేదు. కొన్నిచోట్ల సర్పంచ్‌ను పక్కనపెట్టి ఉపసర్పంచ్‌లే రాజకీయాలు చేస్తున్న వైనాలూ ఉన్నాయి. ఇటువంటి పల్లెల్లో వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో టికెట్ ఆశించే నేతలు ఇప్పటి నుంచే పాలకవర్గాన్ని తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు పావులు కదిపే అవకాశాలు ఉన్నాయి.. లేదా ఉపసర్పంచ్‌ను తమ అనుకూల వ్యక్తిగా మలుచుకుని వచ్చే ఎన్నికల్లో సర్పంచ్‌గా బరిలోకి దింపే ప్రయత్నాలు జరగొచ్చు. "రిజర్వేషన్లు కలిసి వస్తే నేను.. లేకపోతే నువ్వు".. "నేటి ఉపసర్పంచే రేపటి సర్పంచ్" అనే రీతుల్లో ఎత్తులకు పైఎత్తులు వేస్తూ సాగుతోంది పల్లె రాజకీయం. 2019 ఎన్నికల్లోనూ లబ్ధి పొందొచ్చనే ఆలోచనతో నేతలు పల్లెల్లో పావులు కదుపుతున్నారు.

‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?**
   ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హ
   సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా
2. **భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?**
   ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
   సి) జస్టిస్ రంజన్ గగోయ్
   డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే
3. **కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?**
   ఎ) ఉహూరు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
   సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి
4. **2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?**
   ఎ) 15 బి) 14 సి) 16 డి) 13
5. **కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?**
   ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
   సి) పహలాజ్ నిహలని డి) అదూర్ గోపాలకృష్ణన్
6. **2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?**
   ఎ) నీరజ్ చోప్రా బి) దవింద్‌సింగ్ ఖాంగ్
   సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్
7. **ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?**
   ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
   సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9
8. **పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?**
   ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ
9. **పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?**
   ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
   సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన
10. **2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?**
    ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
    సి) మద్రాస్ డి) హైదరాబాద్
11. **మసూమా ఎబ్టేకర్, మౌలావర్ది అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?**
    ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్
12. **పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?**
    ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
    సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్
13. **కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?**
    ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
    డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్
14. **'BIMSTEC' కి సంబంధించి సరైనది?**
    ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
    బి) 1997 జూన్ 6న ప్రారంభం
    సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ
15. **2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?**
    ఎ) థింపు(భూటాన్)
    బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
    సి) న్యేపిడా(మయన్మార్)
    డి) న్యూఢిల్లీ(ఇండియా)
16. **అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?**
    ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
    బి) జస్టిస్ దీపక్ మిశ్రా
    సి) జస్టిస్ కురియన్ జోసఫ్
    డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్
17. **2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
    ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
    బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
    సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్
18. **2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?**
    ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
    సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. **అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?**
    ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా
20. **2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?**
    ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి
21. **పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?**
    ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
    సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా
22. **2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?**
    ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
    సి) అలహాబాద్ డి) కోల్‌కతా
23. **‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
    ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
    బి) మాండలే(మయన్మార్)
    సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
    డి) సిసిలి(ఇండోనేషియా)
24. **కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?**
    ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
    సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్
25. **2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?**
    ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
    సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర
26. **2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?**
    ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
    సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్
27. **2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?**
    ఎ) శ్రీలంక బి) మలేషియా
    సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్
28. **కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌ఫౌ’ని ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?**
    ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
    సి) శ్రీలంక డి) నేపాల్
29. **కజకిస్థాన్ రాజధాని ఆస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
    ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్
30. **‘దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?**
    ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
    బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
    సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
    డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం
31. **ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?**
    ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్
32. **SATH(సస్టైనబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?**
    ఎ) కర్ణాటక బి) అస్సోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్
33. **SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?**
    ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్
34. **ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?**
    ఎ) చంపారన్ ఉద్యమం
    బి) క్విట్ ఇండియా ఉద్యమం
    సి) సహాయ నిరాకరణ ఉద్యమం
    డి) శాసన ఉల్లంఘన ఉద్యమం
35. **ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?**
    ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
    సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా
36. **ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?**
    ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
    బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
    సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
    డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)
37. **ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?**
    ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
    సి) జాక్ మా డి) దేవ్ పటేల్
38. **17 దేశాలు పాల్గొన్న ‘హార్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
    ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
    సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)
39. **ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?**
    ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989
40. **భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?**
    ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
    సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
    డి) గుర్‌గామ్(హర్యాన)
41. **2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?**
    ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
    సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)
42. **యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?**
    ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్
43. **ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?**
    ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
    సి) బాక్సింగ్ డి) షూటింగ్
44. **భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?**
    ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

1) సి	7) బి	13) డి	21) బి	29) డి	37) డి
2) బి	8) డి	14) డి	22) ఎ	30) సి	38) డి
3) ఎ	9) సి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
4) డి	10) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
5) ఎ	11) ఎ	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
6) బి	12) బి	18) డి	26) బి	34) బి	42) సి
		19) డి	27) బి	35) సి	43) డి
		20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applica tions) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అస్సోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోదీ బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్హింద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) రుబి
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో ఎస్ 3 & ఎస్ 5 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియోమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టీయు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్ టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసీఏఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియలం ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000
ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్ దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.



ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం

జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR

కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR Inorbit Mall 10.30,1.35,4.20,7.05,10.10
PVR RK Complex బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR Central Mall 10.55,2.00,4.25,7.15,10.25
PVR Froum Mall 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20
INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas Ameerpet - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis Kukatpally - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - Malkajgiri - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis Attapur - 10.10,1.10,4.10,7.10,10.10
Asian GPR Multiplex Kukatpally 10.25,4.20,7.40,10.20
Asian Cinemas Attapur 10.25,1.20,1.40,4.15,7.15,10.15
Asian Radhika Movieplex Kapra 10.30,4.20,7.20,10.20
Asian Cine Square Uppal 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
Miraj - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK Multiplex L.B.Nagar 10.45,4.15,7.15,10.15
Asian Cinemas 10.40,1.40,4.35,4.45,7.30,10.25
Geetha Asian 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
9.40,10.00,12.40,3.50,6.55,10.00

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
జగదాంబ - ఘట్‌కేసర్
విమల్ - బాలానగర్
కృష్ణ సినిమా - నాగారం
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్
సెలక్ట్ - మచ్చబొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
జ్యోతి - ఐడిఏ బొల్లారం
ముకుంద్ - మేడ్చల్

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15
PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45
PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
INOX M.P. Mall ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40
S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM
SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:
కళ్యాణి - బోయిన్‌పల్లి
సత్యం - అమీర్‌పేట్
వైజయంతి - నాచారం
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్
సాయిపూజ - సూరారం
వెంకటసాయి - కీసర

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట్ 11.00,2.00

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10

సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30

శివగంగా మల్టీప్లెక్స్ ఎ/సి - గడ్డిఅన్నారం

షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30 AM

స్వప్న ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 1.00,3.30,8.15,10.45

PVR - మాదాపూర్ 11.35,2.20,7.35,10.20

PVR - బంజారాహిల్స్ 1.50,7.45,11.00

PVR ఎ/సి - పంజాగుట్ట 4.55,7.40,10.20

PVR - కూకట్‌పల్లి 11.10,1.50,5.00,7.35,10.50

INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్

INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ

ఎ/సి - అమీర్‌పేట్ 11.00,1.50,7.40

ఎ/సి - శామీర్‌పేట్ 1.50,7.40

Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 11.40,2.15,7.50

Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,2.20,7.55,10.45

Cinépolis - అత్తాపూర్ 11.10,2.00,7.35

Cine Planet ఎ/సి - కొంపల్లి 10.50,4.00,7.40

మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.20,7.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,9.15

ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.50,7.50

ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.50,4.50

ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40,10.40

ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.50,7.40

MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్


ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జెమిని కాంప్లెక్స్ ఎ/సి - వరంగల్ | సాయికృష్ణ ఎ/సి - కరీంగనగర్ | దేవి 70 ఎంఎం ఎ/సి - నిజామాబాద్ | దుర్గా కళామందిర్ - జగిత్యాల

ఆదిత్యా 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం | శ్రీనివాస - మహబూబ్‌నగర్ | కృష్ణప్రియ 70 ఎ/సి - కోదాడ | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం



అంజలి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - కూకట్‌పల్లి

ఎ/సి - అమీర్‌పేట్ | ఎ/సి - కొంపల్లి

అలంకార్ - సూర్యాపేట

లక్ష్మి ఎ/సి - శంకరంపేట్

తిరుమల ఎ/సి - గజ్వేల్

శ్రీనివాస - ఆమన్‌గల్

విశ్వరూప - కొత్తగూడెం

రాజా డీలక్స్ - కరీంనగర్


ASIAN శ్రీదేవి - హన్మకొండ

GEETHA ASIAN గీతా - నిజామాబాద్

త్వరలో:

వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర - తిరుమలగిరి



సప్తగిరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇన్‌సోమ్నియా- ఖైరతాబాద్ 7.00,10.00

షమా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00

ప్రియా - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30

యాకుత్ మహల్ - యాకుత్‌పుర 12.00,3.00,6.30,9.30

Cinépolis 10.10,2.05,4.35,7.25,11.00

Cinépolis 10.00,1.15,4.20,7.30,10.45

Cinépolis 9.45,3.30,5.10,7.40,9.50,10.50

1.45,7.45,10.45

Cine 1.40,10.35

మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్

- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్

ASIAN 10.35,4.35,10.35

ఎ/సి - 2.30,9.20

ASIAN ఎ/సి - 4.20

ASIAN ఎ/సి - 1.40,7.40

ASIAN - కాప్రా 4.20PM

MUKTA A2 రామకృష్ణ

35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

వెంకటరమణ

మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15

PRASADS 10.30,1.30,4.30,7.30,10.45

PVR 10.40,1.00,4.10,7.30,10.50

PVR 10.10,7.20,11.10

PVR 10.05,1.00,4.30,7.30,11.00

PVR 10.05,11.20,1.00,4.20,7.40,11.00

INOX 10.10,2.10,3.40,6.55,10.10

INOX 10.10,1.10,3.50,7.00,10.10

10.10,1.15,7.20,10.40

10.10,4.20,7.30

ఎ/సి - 11.30,6.30

S2 సినిమాస్ - వరంగల్ 1.15,615

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్

తిరుమల - నిజామాబాద్

రేపే బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఐడిఎ బొల్లారం

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళా - మూసాపేట్ | Cine Planet సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్

వెంకట్రామా - వరంగల్ | పవన్ ఎ/సి - నిజామాబాద్ | లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి

రాజా డీలక్స్ - కరీంనగర్ | సాయికృష్ణ - కోదాడ | భువనేశ్వరి - ఐజా

బృందావన్ - వనపర్తి | అలంకార్ - సూర్యాపేట | కిన్నెరసాని - ఖమ్మం

మహేశ్వరి - మహబూబ్‌నగర్ | శ్రీనివాస - ఆమన్‌గల్ | శ్రీనివాస - తాండూర్

కృష్ణ ఎ/సి - సత్తుపల్లి

Contact Nos. 9391013613 / 9849051354

రేపే బ్రహ్మాండమైన విడుదల



స్వప్న 35 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ - మూసాపేట్

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS PVR INOX AMEERPET SHAMEERPET Cinépolis Cinépolis Cinépolis Cine Planet ASIAN ASIAN ASIAN RADHIKA ASIAN Cinetown MULTIPLEX ASIAN ASIAN GEETHA ASIAN

Contact - 9296509333

భవిష్యత్ కోసం బాల్యంలో టీకా

- ప్రాణాంతక వ్యాధులనుంచి చిన్నారులకు రక్షణ
- ఒకే టీకాతో రెండు రోగాలకు చెక్

లింగాలఘణపురం: అసలే వర్షాకాలం.. ఆపై వ్యాధులకు సోకేందుకు ఎక్కువ అవకాశాలుండే కాలం కూడా.. ఇంకేముంది వ్యాధి నిరోధక శక్తి తక్కువగల చిన్నారుల్లో ప్రమాదకర వ్యాధులు దాడి చేసేందుకు ముప్పు పొంచి ఉండే సమయం.. మలేరియా, టైఫాయిడ్, తదితర విష జ్వరాలు సైతం ఇదే సీజన్లో వ్యాప్తి చెంది అనారోగ్యం పాల్జేస్తాయి. వాటి నుంచి రక్షణ పొందాలంటే శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు యాంటీబయోటిక్ టీకాలను వేయించుకోవడం అత్యంత ఆవశ్యకం. ఈ రకమైన వ్యాధులతో పాటు అదేకోవకు చెందిన మీజిల్స్(తట్టు), రుబెల్లా వైరస్ సోకి దేశంలో సుమారుగా ప్రతీ ఏటా 49,200 మంది మృత్యువాత పడుతున్నట్లుగా డబ్ల్యుహెచ్‌వో (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇలాంటి బాలలకు శ్రీరామ రక్షగా మీజిల్స్, రుబెల్లా టీకాలు శ్రీరామరక్షగా ఉపకరిస్తాయని భావించిన కేంద్ర ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా మీజిల్స్, రుబెల్లాపై దృష్టి సారించింది. ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు మీజిల్స్, రుబెల్లా టీకాలను వేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది.

ఎవరెవరికి వేస్తారంటే...

మీజిల్స్, రుబెల్లా టీకాలు తొమ్మిది మాసాల చిన్నారుల నుంచి 15 ఏళ్ల వయసున్న విద్యార్థుల వరకు వేయించుకోవాలి. పోషకాహారం లోపం కలిగిన చిన్నారుల్లో అతిసారం, న్యుమోనియా వంటి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి వాళ్లను ప్రత్యేకంగా గుర్తించి టీకాలు వేసేందుకు ప్రాధాన్యతనివ్వాలి. తేలికపాటి శ్వాస సంబంధ ఇబ్బందులు, అతిసారం, స్వల్ప జ్వరం ఉన్నప్పటికీ మీజిల్స్, రుబెల్లా టీకాలు ఇవ్వొచ్చని వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

ఎవరికి వేయించకూడదంటే...

అధిక జ్వరంతో బాధపడుతున్న చిన్నారులు, ఇతర తీవ్రమైన వ్యాధులు (స్పృహలో లేకపోవడం, అపస్మారక స్థితిలో ఉండటం) పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులకు, గతంలో ఈ టీకా వేయించుకుని అలర్జీ, లేదా తీవ్ర రియాక్షన్‌కు గురైన వాళ్లకు మీజిల్స్ రుబెల్లా టీకాలు వేయకూడదు.



15 ఏళ్ల లోపు వారికే ఎందుకంటే...

వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సంస్థ పరిశీలనలో 15 ఏళ్ల వయసు లోబడి ఉన్న చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా వైరస్ సోకినట్లు గుర్తించింది. ఇందుకోసం 15 ఏళ్ల వయసున్న విద్యార్థులే లక్ష్యంగా వారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు వారినే ఎంచుకుని ముందుకు సాగుతోంది.

టీకాలను ఎక్కడ వేస్తారంటే...

మీజిల్స్, రుబెల్లా టీకాలను పల్స్ పోలియో మాదిరిగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర జనసందోహం కలిగిన ప్రాంతాల్లో వేయరు. ప్రధానంగా ఈ వయసు కలిగిన చిన్నారులు దేశవ్యాప్తంగా పాఠశాల కేంద్రంగా అందుబాటులో ఉంటారు కాబట్టి అన్ని పాఠశాలల్లో మీజిల్స్ రుబెల్లా టీకాలను వేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలను చేపట్టింది. పాఠశాలకు వెళ్లని, మిగిలిపోయిన చిన్నారులకు సమీప ఆరోగ్య ఉప కేంద్రాలలో టీకాలను వేస్తారు. అంతేకాని ఇంటింటికి తిరిగి వేయరు.

మీజిల్స్ వల్ల అనర్థాలు...

మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాధి చిన్నారుల పట్ల ప్రాణాతంకమైందిగా చెప్పుకోవచ్చు. చిన్నారుల్లో వైకల్యం, మరణాలకు ఇదొక కారణభూతంగా నిలుస్తోంది. ప్రధానంగా దగ్గడం, తుమ్మడం ద్వారా వచ్చే తుంపర్లతో ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తిస్తుంది. తట్టు సోకిన వారికి దద్దుర్లు కనబడటానికి 7 రోజులు ముందు, దద్దుర్లు కనబడ్డ 7 రోజుల తర్వాత వరకు కూడా మీజిల్స్ వైరస్ ఇతర చిన్నారులకు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. దీంతో అతిసారం, న్యుమోనియా, నోటిపూత, చెవి ఇనెఫక్షన్, కళ్లు దెబ్బతినడం సమస్యలు రావడంతో పాటుగా ఇవి తీవ్రమైతే మరణానికి కూడా దారితీసే పరిస్థితులు ఉంటాయని వైద్యనిపుణులు తెలుపుతున్నారు. గర్భిణిగా ఉన్నప్పుడు కలిగే రూబెల్లా ఇన్‌ఫెక్షన్‌తో గర్భం కోల్పోవడం గానీ మృతశిశువు జన్మించడం జరుగుతుంది. నవజాత శిశువుల్లోనైతే అంధత్వం, వినికిడి లోపం, హృదయ సంబంధిత వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుంది. ఇమ్యునైజేషన్ పొందని చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇంతటి ప్రమాదకర వైరస్ సోకకుండా ఉండేందుకు టీకా వేయించుకోవడం ఒకే ఒక్క మార్గం. ఇందుకోసం 9 నెలల వయసు చిన్నారుల నుంచి 15 సంవత్సరాల పిల్లల వరకు ఒకే రకమైన ఎంఆర్ టీకాను కచ్చితంగా ఇప్పిస్తే రెండు రకాల ప్రాణాంతక వ్యాధులకు చెక్‌పెట్టవచ్చని వైద్యాధికారులు అంటున్నారు. గతంలో వ్యాక్సిన్ వేయించుకున్న చిన్నారులకు కూడా ఈ వ్యాక్సిన్ మళ్లీ వేయించుకోవచ్చని, చిన్నారుల్లో రోగనిరోధక శక్తిని పెంచేందుకు దోహదపడుతుందని వారు స్పష్టం చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా 178 బృందాలు ఏర్పాటు చేశాం..

- అన్నప్రసన్న కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి



జిల్లాలోని 13 పీహెచ్‌సీలు, ఒక అర్బన్ యూనిట్ పరిధిలో మొత్తం జిల్లా వ్యాప్తంగా 1,18,004 చిన్నారులు 9 మాసాల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలు ఉన్నట్లు గుర్తించాం. వారందరికీ ఎంఆర్ టీకాలు వేసేందుకు జిల్లాలో 178 బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశాం. ఒక్కో బృందంలో ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ టీచర్, ఆశావర్కర్ ఉంటారు. ప్రతీ రోజు ఒక్కో టీం 200 మంది చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేయాల్సి ఉంటుంది. ఒక పాఠశాలలో ఉండే విద్యార్థుల సంఖ్యను బట్టి ఎన్ని టీంలు వెళ్లాలనే ప్రణాళికను రూపొందించాం. ఒక పాఠశాలలో మొత్తం ఒకే రోజు పూర్తి చేస్తారు. జనగామ జిల్లాలో ఎంఆర్ టీకాల ప్రక్రియ ఈనెలాఖరులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాం.

మిజిల్స్, రుబెల్లా టీకాలు వేయించాలి : కలెక్టర్ శ్రీదేవసేన

జనగామ టౌన్: చిన్నపిల్లలకు హాని కలిగించే తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని కలెక్టర్ శ్రీదేవసేన కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో రూబెల్లా టీకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాజరై ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని విద్యార్థులందరికీ టీకాలు ఇప్పించాలన్నారు. అలాగే ఇంటి వద్ద ఉండే చిన్నారుల కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు ఇప్పించాలన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలు గల తల్లిదండ్రులు విధిగా టీకాలు ఇప్పించాలన్నారు. ర్యాలీలో ఏకశిల పబ్లిక్ స్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్, శ్రీఅరబిందో, సెయింట్ పాల్స్, స్కాలర్స్ గ్రామర్ స్కూల్, ఏకశిల, వైష్ణవి, ఆర్యభట్ట హైస్కూళ్లు, జిప్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో అన్నప్రసన్నకుమారి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బి.శంకర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి, జీఎస్టీ కోఆర్డినేటర్ చిర్ర ఉపేందర్‌రెడ్డి, ఐఎంఎ నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ సీహెచ్ రాజమౌళి, లయన్స్ ప్రతినిధులు కన్నా పరుశరాములు, మార్క వేణుగోపాల్, కర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావాలు వెల్లివిరియాలి : కలెక్టర్



ఓబుల్ కేశ్వాపూర్‌లో హోమంలో పాల్గొన్న కలెక్టర్ శ్రీదేవసేన

జనగామ రూరల్ : మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్‌లో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలకు మంగళవారం రాత్రి జరిగిన హోమంలో కలెక్టర్ శ్రీదేవసేన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంసృతి, సంప్రదాయాలకు నిలయంగా, విద్య, విజ్ఞానం, విలువలతో కూడిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ఉపాధి రంగాలకు కేంద్రంగా ఈ ప్రాంతం రాణించాలని ఆకాంక్షించారు. సకల సౌకర్యాలకు కల్పించి మినీ తిరుపతిగా ముస్తాబు చేస్తున్న ఆలయ కమిటీని అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పర్యాటక శాఖ, కల్చరల్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, సర్పంచ్ ధర్మ జయప్రకాశ్‌రెడ్డి, బాలాచారీ, రఘు, ఆలయ కమిటీ చైర్మన్ బుర్రా ఆంజనేయులు, వైస్ ఎంపీపీ బడికె ఇందిర కిష్టస్వామి, రవిశంకర్, శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, వేణు పాల్గొన్నారు

నేటి నుంచే వ్యాక్సినేషన్

● డీఎంఅండ్‌హెచ్‌వో అన్నప్రసన్నకుమారి

జనగామ టౌన్ : రుబెల్లా, మీజిల్స్ నివారణ కార్యక్రమంలో భాగంగా 17 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించబడునని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ అన్నప్రసన్నకుమారి తెలిపారు. డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడారు.

జిల్లాలో 9 నుంచి 15 సంవత్సరాల పిల్లలు 1,18,004 మందికి వ్యాక్సినేషన్ వేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. 566 ప్రభుత్వ పాఠశాలలు, 110 ప్రైవేటు పాఠశాలలు, 686 అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ వేస్తారని తెలిపారు. వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కోసం 265 మంది వైద్య సిబ్బంది, 686 మంది అంగన్‌వాడీ టీచర్లు, 608 మంది ఆశావర్కర్లు, 3 మొబైల్ టీంలు, 178 వైద్య టీమ్‌లను ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు.

10 వాహనాలలో వైద్యులు సిద్ధంగా వుంటారని ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా పిల్లలకు మీజిల్స్ రూబెల్లా టీకాలు వేయించాలన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచ హైస్కూల్‌లో ఈ నెల 17న ఉదయం 10 గంటలకు స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా వ్యాక్సినేషన్ ప్రారంభిస్తారని ఇదే రోజు అన్ని మండలా కేంద్రాలలోని పాఠశాలల్లో కార్యక్రమం ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. సమావేశంలో జిల్లా చైల్డ్ హెల్త్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శంకర్, డాక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.